ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
5
అనకాపల్లి
జిల్లా వార్తలు
శనివారం 8 జూన్ 2024



డీసీసీబీ చైర్మన్ పదవికి కోలా గురువులు రాజీనామా

విశాఖపట్నం, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): విశాఖ జిల్లా కేంద్ర సహకార బ్యాంకు చైర్మన్ పదవికి వైసీపీ నేత కోలా గురువులు శుక్రవారం రాజీనామా చేశారు. వ్యక్తిగత కారణాలతో పదవికి రాజీనామా చేస్తున్నట్టు సహకార శాఖ కమిషనర్/రిజిస్ట్రార్‌కు పంపిన లేఖలో పేర్కొన్నారు. చైర్మన్ పదవిలో కొనసాగేందుకు వచ్చే నెల 17వ తేదీ వరకు గడువు ఉంది. అయితే వైసీపీ ఓటమి నేపథ్యంలో నామినేటెడ్ పదవుల్లో ఉన్న వారంతా తమ పదవులకు రాజీనామా చేయాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి ఆదేశాలు జారీచేశారు. కాగా విశాఖ డీసీసీబీ పాలకవర్గంలో పర్సన్‌లు(డైరెక్టర్లు)గా ఉన్న ఇద్దరు ఇప్పటికే తమ పదవులకు రాజీనామా చేశారు.

విస్సన్నపేటపై విచారణ?

ఐదేళ్లుగా వైసీపీ నేతల ఆధ్వర్యంలో కొనసాగిన దందా

- ప్రభుత్వ, డి పట్టా భూములు, గెడ్డలు, వాగులను కప్పేసి వెంచర్లు
- ఫిర్యాదులు చేసినా పట్టించుకోని అధికారులు
- అడుగడుగునా సహకరించిన రెవెన్యూ

(అనకాపల్లి-ఆంధ్రజ్యోతి)

అధికారం అడ్డు పెట్టుకుని వైసీపీ నాయకులు చేసిన భూ దందాపై చర్యలకు రంగం సిద్ధమవుతోంది. కొండలు, వాగులు, వంకలు, కాలువలు, డీ పట్టా భూములను సొంతం చేసుకుని అనకాపల్లి నియోజకవర్గం కశింకోట మండలం విస్సన్నపేటలో రియల్ వ్యాపారం సాగించిన వారిపై విచారణకు ఆదేశాలు వెలువడనున్నాయి. ఖాళీ జాగా కనిపిస్తే చాలు...గెద్దల్లా వాలిపోయి...సొంతం చేసుకున్న వ్యవహారంలో నేతలు, వారికి సహకరించిన రెవెన్యూ యంత్రాంగంతో పాటు, చర్యలు తీసుకునేందుకు వెనుకాడిన జిల్లా స్థాయి అధికారులు సైతం విచారణను ఎదుర్కొనే పరిస్థితులు కనిపిస్తున్నాయి.



విస్సన్నపేట వద్ద వేసిన లేఅవుట్‌లో రోడ్లు

అనకాపల్లి నియోజకవర్గ పరిధిలో మంత్రి గుడివాడ అమర్‌నాథ్ అనుచరుల కనుసన్నల్లో ఆక్రమణల పరంపర యథేచ్ఛగా సాగిపోయింది. కశింకోట మండలం బయ్యవరం రెవెన్యూ పరిధిలో రికార్డుల ప్రకారం వందలాది ఎకరాల ప్రభుత్వ భూములు ఉన్నాయి. సర్వే నంబరు 195/2లో సుమారు 609.24 ఎకరాలను వైసీపీ నేతలు తమ కబంధ హస్తాల్లోకి తెచ్చుకున్నారు. ఇందులో కొంతమేర జిరాయితీ కాగా ... మిగతా 8వ పేజీలో



2023 ఆగస్టు 14న విస్సన్నపేటలో కబ్జాకు గురైన భూములను పరిశీలిస్తున్న జనసేన అధినేత పవన్ కల్యాణ్

భూ కబ్జాలపై విచారణ జరిపిస్తాం



విస్సన్నపేటలో అప్పటి మంత్రి గుడివాడ అమర్‌నాథ్, ఆయన అనుచరులు సాగించిన భూదోపిడీపై విచారణ జరిపిస్తాం. ఈ వ్యవహారంలో కలెక్టర్‌కు ఎన్నిమార్లు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదు. టీడీపీ, జనసేన ఆధ్వర్యంలో ఆక్రమిత భూముల వద్ద ధర్నా చేసినా స్పందన లేదు. మంత్రి భూదందాను జనసేన అధినేత పవన్‌కల్యాణ్ కూడా సందర్శించి కేంద్ర ప్రభుత్వానికి లేఖ రాశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నేపథ్యంలో త్వరలోనే చంద్రబాబునాయుడును కలిసి విస్సన్నపేటలో వైసీపీ నేతల భూముల కబ్జా వ్యవహారంపై విచారణ జరిపించి, పేదల డీపట్టాల భూములు వారికే దక్కేలా చేస్తాం.

- పీలా గోవింద సత్యనారాయణ, మాజీ ఎమ్మెల్యే, అనకాపల్లి

అధ్వాన దారులతో అవస్థలు

ఏళ్లుగా పట్టించుకోని వైసీపీ సర్కారు

- మరమ్మతులు కూడా చేపట్టని వైనం
- గోతుల రోడ్లపై వాహన చోదకుల అవస్థలు
- ప్రమాదాల బారిన పడి గాయపడుతున్న పరిస్థితి

జిల్లాలో రహదారులు దారుణంగా మారాయి. ఏళ్లుగా కనీస నిర్వహణకు నోచుకోకపోవడం, వైసీపీ సర్కారు పట్టించుకోకపోవడంతో నడిచేందుకు కూడా వీలులేని విధంగా మారిపోయాయి. దీంతో వాహనచోదకులు ప్రమాదాలకు గురై గాయపడుతున్నారు. అయినప్పటికీ మరమ్మతులు చేపట్టేందుకు కూడా అధికారులు చర్యలు తీసుకోకపోవడంతో దుర్భర దారుల్లో దారుణ ప్రయాణాలు సాగిస్తున్నారు.



పాతకృష్ణాదేవిపేట గ్రామానికి వెళ్లే రహదారి మధ్యలో గోతులు

కృష్ణాదేవిపేట/చోడవరం/అనకాపల్లి టౌన్ : గొలుగొండ మండలంలోని పాతకృష్ణాదేవిపేట-చోద్యం, ఏఎల్‌పురం-కొంగసింగి, ఏఎల్‌పురం-పాతకృష్ణాదేవిపేట తదితర గ్రామాల రహదారులకు వైసీపీ పాలనలో మోక్షం లేకుండాపోయింది. ప్రస్తుతం కురుస్తున్న వర్షాలతో గోతుల్లో నీరు చేరి ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో వాహనచోదకులు ప్రమాదాల బారినపడిన పడుతున్నారు. ఎదురుగా వచ్చే వాహనాలను తప్పించే క్రమంలో కిందపడుతున్నారు. ఈ రహదారి గుండా నిత్యం గిరిజన, మైదాన గ్రామాలు ప్రజలు రాకపోకలు సాగిస్తుంటారు. రహదారికి మరమ్మతులు చేపట్టాని పలుమార్లు అధికారులు పాలకులకు ఫిర్యాదు చేసినా పట్టించుకోలేదని వారంతా వాపోతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి గోతులు పూడ్చాలని కోరుతున్నారు.



లింగంపేటలో గోతులమయంగా మారిన తారు రోడ్డు

చెరువులా మారిన లక్ష్మీపురం రోడ్డు

చోడవరం లక్ష్మీపురం రోడ్డు నాలుగేళ్లపాటు స్థానికులను తీవ్ర కష్టాల పాలు చేసింది. చివరకు రూ.55లక్షలతో గత ఏడాది చివర్లో పనులు చేపట్టి తారురోడ్డు వేయడంతో కొంతవరకు కష్టాలు తీరాయి. అయితే చోడవరం నుంచి లక్ష్మీపురం వరకూ రోడ్డు వేసిన కాంట్రాక్టర్ స్థానిక ద్వారకానగర్ సమీపంలోని కృష్ణుడి గుడి వద్ద చిన్న బిట్టును వదిలేశారు. కల్వర్టులు నిర్మించిన తరువాత రోడ్డు వేస్తామని చెప్పి, ఆ తరువాత పట్టించుకోలేదు. దీంతో వర్షం పడితే కల్వర్టు వద్ద చెరువును తలపించేలా మారుతోంది. పీఆర్ అధికారులు స్పందించి రోడ్డు పనిపూర్తిచేసేలా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

తవ్విపోస్తే... నవ్విపోరా..!

అనకాపల్లి పట్టణంలో పైపులైన్ల నిర్మాణం కోసం జీవీఎంసీ అధికారులు సిమెంటు రహదారుల్లో మూడింతలు తవ్వేసి, ఆ మట్టిని గోతుల్లోనే నింపేశారు. తిరిగి సీసీ రోడ్డు నిర్మించకపోవడంతో స్థానికులు తీవ్ర అవస్థలు ఎదుర్కొంటున్నారు. నెలలు గడిచినా రోడ్డు నిర్మాణం చేపట్టకపోవడంతో అసహనం వ్యక్తం చేస్తున్నారు. పట్టణ ప్రజలకు స్వచ్ఛమైన తాగునీటిని అందించేందుకు ... మిగతా 8వ పేజీలో

అచ్యుతాపురంలో కూటమి హవా

32 పంచాయతీల్లో జనసేనకు ఆధిక్యం

- మూడో వంతు మెజారిటీ అందించిన ప్రజలు
- సుందరపు విజయంలో కీలకంగా మారిన మండలం

అచ్యుతాపురం, జూన్ 7:



వైసీపీకి కంచుకోటగా భావించే అచ్యుతాపురం మండలం ఈ సారి ఎన్నికల్లో కూటమికి అండగా నిలిచింది. ఎలమంచిలి జనసేన అభ్యర్థి సుందరపు విజయకుమార్‌కు ఏకంగా 15వేలకు పైగా ఆధిక్యతను కట్టబెట్టింది. మాజీ ఎమ్మెల్యే కన్నబాబు రాజు బెదిరింపులు, అకృత్యాలకు మండలంలోని మొత్తం 34 పంచాయతీల్లో ఏకంగా 32 పంచాయతీల ప్రజలు చెక్ పెట్టారు. కేవలం రెండు పంచాయతీల్లో అదీ అతి స్వల్ప మెజారిటీ మాత్రమే కన్నబాబురాజుకు దక్కింది.

ఎలమంచిలి నియోజకవర్గం పరిధిలో రాంబిల్లి, అచ్యుతాపురం, ఎలమంచిలి, మునగపాక మండలాలున్నాయి. ఇక్కడ జనసేన అభ్యర్థి సుందరపు విజయకుమార్ 48,956 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. ఇందులో కేవలం అచ్యుతాపురం మండలం నుంచే 15,344 ఓట్ల ఆధిక్యత లభించింది.

గత సార్వత్రిక ఎన్నికల్లో వైసీపీ అభ్యర్థి కన్నబాబురాజుకు అనేక పంచాయతీలు అండగా నిలిచాయి. దీనికితోడు గెలిచిన తరువాత కన్నబాబు రాజు జనాన్ని భయభ్రాంతులకు గురిచేయడంతో పంచాయతీ ఎన్నికల్లో ఇతర పార్టీల మద్దతుదారులుగా రంగంలోకి దిగేందుకు కూడా చాలామంది భయపడే పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో మండలంలోని 34 పంచాయతీల్లో ఐదు పంచాయతీలు, 320 వార్డులకు గాను 89 వార్డుల్లో వైసీపీ మద్దతుదారులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కేవలం ఆరు పంచాయతీల్లో మాత్రమే టీడీపీ గెలవగలిగింది. ఇందులో గొర్లె ధర్మవరం సర్పంచ్ ఎమ్మెల్యే కన్నబాబు రాజు పెడుతున్న ఇబ్బందులను తట్టుకోలేక వైసీపీలో చేరిపోయారు. ఇక మండలంలోని 21 ఎంపీటీసీ, ఒక జెడ్‌పీటీసీ స్థానాలను కూడా వైసీపీ అభ్యర్థులే గెలుచుకున్నారు.

జనసేనకు అండగా...

తాజాగా జరిగిన ఎన్నికల్లో వైసీపీ పంచాయతీలుగా పేర్గాంచిన అనేకచోట్ల జనసేనకు భారీగా మెజారిటీ లభించింది. మండలం కేంద్రమైన అచ్యుతాపురంలో జనసేనకు 466 ఓట్లు మెజారిటీ వచ్చింది. ఇక్కడ 1,136 ఓట్లు పోలవగా వైసీపీకి కేవలం 306 ఓట్లు వచ్చాయి. జనసేనకు 1,136 ఓట్లు పోలయాయి. హరిపాలెంలో 339, అందలాపల్లిలో 457, దుప్పితూరులో 223, మడుతూరులో 733, మోసయ్యపేటలో 405, చోడపల్లిలో 857, కొండకర్లలో 419, చీమలాపల్లిలో 394, నునపర్తిలో 432, ఖాజీపాలెంలో 251, తిమ్మరాజుపేటలో 177, ఎర్రవరంలో 108, ఉప్పవరంలో 97, మల్లవరంలో 27, ఆవసోమవరంలో 323, దొప్పెర్లలో 621, జడ్పీటీసీ సభ్యుడు లాలం రాంబాబు తమ్ముడు, సర్పంచ్ పైడికొండ స్వగ్రామం భోగాపురంలో జనసేనకు 169 ఓట్ల ఆధిక్యం లభించింది. పూడిలో 310, గొర్లె ధర్మవరంలో 255, వెదురువాడలో 173, చిప్పాడలో 110, దోసూరులో 587, రాజాన పాలెంలో 360, తంతడిలో 312 ఓట్లు జనసేనకు మెజారిటీ వచ్చాయి. ఇక మండలంలో అతిపెద్ద పంచాయతీలైన పూడిమడకలో ఏకంగా 2,964, సెజ్ పునరావాస కాలనీ (దిబ్బపాలెం)లో 2,515 ఓట్ల మెజారిటీ వచ్చింది. మొత్తమ్మీద అచ్యుతాపురం మండలంలో జనసేన అభ్యర్థికి 15,344 ఓట్లు మెజారిటీ లభించింది. కాగా ఇరువాడలో 59, జంగులూరులో 52 ఓట్లు మాత్రమే వైసీపీకి అధికంగా వచ్చాయి.

ఖాయిలా దిశగా తాండవ షుగర్స్!

మూడేళ్లుగా క్రషింగ్‌కు దూరమైన చక్కెర కర్మాగారం

- ఉపాధి కోల్పోయిన వందలాది కార్మికులు
- జీతాల బకాయిలు కోసం ఇప్పటికీ ఎదురుచూపులు
- దుమ్ము, తుప్పు పట్టిన యంత్రాలు

- నిరుపయోగంగా రూ.6.31 కోట్ల ఆటోమేషన్ ఎక్విప్‌మెంట్
- వైసీపీ ప్రభుత్వ చర్యలతో మూత దిశగా పయనం

పాయకరావుపేట, జూన్ 7:

కొన్నేళ్లుగా తీవ్ర ఒడిదుడుకులు ఎదుర్కొంటున్న పాయకరావుపేటలోని తాండవ సహకార చక్కెర కర్మాగారం మూడేళ్లుగా తీవ్ర ఆర్థిక సంక్షోభంలో కూరుకుపోయింది. క్రషింగ్ పూర్తిగా నిలిపివేయడంతో ఫ్యాక్టరీలో పనిచేస్తున్న వందలాది మంది కార్మికులు జీవనోపాధి కోల్పోయారు. పైగా వారికి ఫ్యాక్టరీ యాజమాన్యం జీతాలు చెల్లించలేని స్థితిలో ఉండడంతో చేసేందుకు పని, చేతిలో చిల్లిగవ్వలేక కుటుంబ పోషణకు కార్మికులంతా కూలి పనులకు వెళ్లాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.



నిర్మానుష్యంగా ఫ్యాక్టరీ ఆవరణ

వేలమంది చెరకు రైతులకు ఐదు దశాబ్దాలుగా ప్రధాన జీవనాధారంగా, వందలాది కార్మికులకు ఉపాధి కల్పిస్తూ సేవలందించిన తాండవ సహకార చక్కెర కర్మాగారం రెండు దశాబ్దాలుగా సుమారు రూ.40 కోట్ల నష్టాల్లో నడుస్తున్న విషయం తెలిసిందే. దీంతో ఏటా క్రషింగ్ సీజన్‌లో ఫ్యాక్టరీలో ఉత్పత్తి అయ్యే పంచదారను ఆప్‌కాబ్‌లో తనఖాపెట్టి చెరకు సరఫరాచేసిన రైతులకు పేమెంట్లు, కార్మికులకు జీతాలు, ఫ్యాక్టరీ నిర్వహణ చేపడుతున్నారు. అయితే గత 35 ఏళ్లుగా ఫ్యాక్టరీలో యంత్రాలు ఆధునికీకరణకు నోచుకోక, బస్తా పంచదార ఉత్పత్తికి అయ్యే ఖర్చు కంటే మార్కెట్‌లో ధర తక్కువగా ఉండడంతో రైతుల పేమెంట్లు, కార్మికుల జీతాల చెల్లింపునకు ప్రభుత్వ సాయం కోసం ఎదురు చూడాల్సిన పరిస్థితికి చేరింది. ఏడేళ్ల క్రితం ఫ్యాక్టరీలోని పంచదార విక్రయాలపై కేంద్రం ఆంక్షలు విధించడంతో ఆర్థిక కష్టాలు మరింత పెరిగాయి. దీంతో 2018-19, 2019-20 క్రషింగ్ సీజన్‌లలో చెరకు సరఫరా చేసిన రైతులకు ఎన్‌సీడీసీ, రాష్ట్ర ప్రభుత్వం అందజేసిన సాయంతో పేమెంట్లు చేయాల్సి వచ్చింది. అయితే 2020-21 క్రషింగ్ సీజన్‌లో ఫ్యాక్టరీకి చెరకు సరఫరా చేసిన రైతులకు రూ.10.65 కోట్లు, కార్మికులకు జీతాల బకాయిలు సుమారు రూ.10 కోట్లు చెల్లించలేని స్థితికి చేరుకోగా రాష్ట్ర ప్రభుత్వం సాయం అందించలేదు. దీంతో రైతులు తమకు రావాల్సిన డబ్బుల కోసం ఏడాదిన్నరగా ఆందోళనలు, ఉద్యమాలు చేసిన తరువాత 2022లో ఫ్యాక్టరీ రైతులకు ఇవ్వాల్సిన నిధులు మాత్రమే ప్రభుత్వం విడుదల చేసింది. జీతాల బకాయిలు ఇప్పటికీ చెల్లించలేదు. సహకార చక్కెర కర్మాగారాలను అభివృద్ధి చేస్తామని పాదయాత్ర ... మిగతా 8వ పేజీలో



ఫ్యాక్టరీలో పాడైన యంత్రాలు

ఏయూలో విగ్రహం మాటేమిటో?

శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం తొలగించాలని రెండు రోజులుగా విద్యార్థుల ఆందోళన

- పాలక మండలి అంగీకారం
- ఏయూలోనూ వైఎస్ఆర్ విగ్రహం
- 2009లో ఏర్పాటు... అప్పట్లోనే విమర్శలు
- ప్లాస్టర్ ఆఫ్ పారిస్‌తో కూడిన ఆ విగ్రహం స్థానంలో కాంస్య విగ్రహాన్ని ఏర్పాటుచేయించిన ప్రస్తుత వీసీ ప్రసాదరెడ్డి
- విగ్రహం తొలగించాల్సిందేనని విద్యార్థి సంఘాల డిమాండ్



ఆంధ్ర విశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేసిన వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి)

అనంతపురంలోని శ్రీకృష్ణదేవరాయ విశ్వవిద్యాలయంలో ఏర్పాటుచేసిన వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాన్ని విద్యార్థి సంఘాల డిమాండ్ మేరకు శుక్రవారం పాలక మండలి తొలగించింది. విద్యా సంస్థల్లో రాజకీయ నాయకుల విగ్రహాలు ఉండకూడదనే నిబంధనను ఉల్లంఘించి ఏర్పాటుచేసినందున దానిని తొలగించాలంటూ విద్యార్థి సంఘాలు రెండు రోజులుగా ఆందోళన చేస్తున్నాయి. దాంతో అధికారులు విగ్రహం తొలగించేందుకు అంగీకరించారు. ఈ నేపథ్యంలో ఆంధ్ర విశ్వవిద్యాలయంలో గల వైఎస్ఆర్ విగ్రహంపై చర్చ మొదలైంది. ఎప్పుడు తొలగిస్తారో ఇక్కడి అధికారులు ప్రకటించాల్సి ఉంది.


పదవుల కోసం విగ్రహాలు

పదవుల కోసం, తమ మనుగడ కోసం కొంతమంది ఆచార్యులు సరస్వతీ నిలయాల్లో రాజకీయ క్రీడకు తెరతీశారు. ఆ విధంగానే ఆంధ్ర విశ్వవిద్యాలయంలో 2009లో దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహం ఏర్పాటైంది. దానిపై ఆనాడే విమర్శలు వెల్లువెత్తాయి. కానీ ఎవరూ పెద్దగా పట్టించుకోలేదు. అప్పుడు ఉప కులపతిగా బీల సత్యనారాయణ ఉన్నప్పటికీ తెర వెనుక కథ అంతా నడిపింది మాత్రం ప్రస్తుత వైస్ ఛాన్సలర్ ప్రసాదరెడ్డేనని చెబుతారు. అక్కడితో ఊరుకోలేదు. వీసీ సీట్లో కూర్చున్నాక ... మిగతా 7వ పేజీలో

జీలుగు విత్తనాలు పుచ్చిపోయాయ్

- సరఫరా చేసిన వ్యవసాయాధికారులు
- గగ్గోలు పెడుతున్న రైతులు

నాతవరం, జూన్ 7: పుచ్చిపోయిన జీలుగు విత్తనాలు సరఫరా చేయడంతో నాతవరం మండలంలోని రైతులు వ్యవసాయాధికారులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. పురుగులతో నిండిపోయిన విత్తనాలు పంపిణీ చేస్తే పంటలు ఎలా పండించగలమని ప్రశ్నిస్తున్నారు. మండలంలోని రైతాంగానికి 50 శాతం సబ్సిడీపై 880 కేజీల జీలుగు, 150 కేజీల పిల్లిపెసర, 15 కేజీల జనుము విత్తనాలను వ్యవయాసాధికారులు సరఫరా చేశారు. అయితే జీలుగు విత్తనాలు పుచ్చిపోయి, పురుగులతో నిండి ఉండడంతో అవి ఏమాత్రం మొలకెత్తే అవకాశంలేదని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. విత్తనాల కోసం ముందుగా రైతుభరోసా కేంద్రాలలో ఆన్‌లైన్ చేయించుకున్నారని, విత్తనాలను కనీసం పరిశీలించకుండా సరఫరా చేయడంపై ... మిగతా 8వ పేజీలో



క్రైం... crime news

విద్యుదాఘాతంతో రైతు మృతి



దాడి సంతోష్ అప్పారావు (ఫైల్ ఫొటో)

మునగపాక (తుమ్మపాల), జూన్ 7: మండల కేంద్రంలో శుక్రవారం విద్యుత్ షాక్‌కు గురై రైతు దాడి సంతోష్ అప్పారావు (36) మృతి చెందారు. రోజు మాదిరిగానే తండ్రితో కలిసి పొలంలో పనులు చేపట్టేందుకు వెళ్తున్న సంతోష్, పొలం దగ్గర విద్యుత్ స్తంభానికి సపోర్టుగా ఉన్న వైరు తాకడంతో షాక్‌కు గురై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. సంతోష్‌కు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. వ్యవసాయం చేసుకుంటూ కుటుంబాన్ని పోషించే సంతోష్ మృతి చెందడంతో కుటుంబమంతా ఆధారం కోల్పోయింది. ఈ సంఘటనతో గ్రామమంతా విషాదఛాయలు అలముకున్నాయి. విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యం కారణంగానే నిండు ప్రాణం పోయిందని గ్రామస్థులు మండి పడుతున్నారు. సంతోష్ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఎన్టీఆర్ వైద్యాలయానికి తరలించారు.

రియల్ ఎస్టేట్ వ్యాపారికి బెదిరింపు కాల్

- డబ్బులు ఇవ్వకపోతే కుమారుడ్ని చంపేస్తానన్న నిందితుడు
- చాకచక్యంగా పట్టుకున్న పోలీసులు



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న ఏసీపీ సునీల్.... (ఇన్‌సెట్లో) నిందితుడు పవన్

కొమ్మాది, జూన్ 7: డబ్బులు ఇవ్వకపోతే కుమారుడ్ని చంపేస్తానని బెదిరించిన వ్యక్తిని పీఎంపాలెం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. నార్త్ జోన్ ఏసీపీ సునీల్, పీఎంపాలెం సీఐ వై. రామకృష్ణ తెలిపిన వివరాలు ప్రకారం.. అనకాపల్లి జిల్లా రాంబిల్లి మండలం దారపాలెం గ్రామానికి చెందిన శివకోటి నాగ వెంకట పవన్ జల్సాలకు అలవాటు పడ్డాడు. దీంతో సుమారు రూ. 15 లక్షల వరకూ అప్పులు చేశాడు. ప్రస్తు తం అతను పీఎంపాలెంలో నివసిస్తున్నాడు. ఈనెల 2న అతను పీఎంపాలెం కార్ షెడ్ ప్రాంతానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారి పోతిన వెంకట్రావుకు వాట్సాప్ కాల్ చేసి రూ. 20 లక్షలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేకపోతే తన కుమారుడ్ని చంపుతానని బెదిరించాడు. దీంతో భయభ్రాంతులకు గురైన వెంకటరావు ఆ నంబరును బ్లాక్ చేశాడు. రెండు రోజుల తరువాత నంబరును అన్ బ్లాక్ చేయగా డబ్బులు ఇవ్వకపోతే నీ కుమారుడ్ని చంపేస్తానని పవన్ నంబరు నుంచి మెసేజ్ వచ్చింది. దీంతో భయపడిన బాధితుడు పవన్‌కు ఫోన్ చేసి తన కుమారుడికి హాని తలపెట్టవద్దని రూ. 5 లక్షల ఇవ్వడానికి అంగీకరించాడు. డబ్బులు సమకూర్చుకునేందుకు 6వ తేదీ ఉదయం 11 వరకు సమయం ఇవ్వాలని అభ్యర్థించాడు. ఈమేరకు గురువారం ఉదయం 7.59 నిమిషాలకు పవన్ సెల్ నుంచి మెసేజ్ వచ్చింది. డబ్బులు సాంకేతిక కళాశాల వద్ద ఉన్న నిర్మానుష్య ప్రదేశానికి తీసుకురావాలని తెలిపాడు. ఈ విషయాన్ని బాధితుడు పీఎం పాలెం పోలీసులకు సమాచారం ఇచ్చాడు. పోలీసులు చాకచక్యంగా వ్యవహరించి బాధితుడు పవన్‌కు డబ్బులిచ్చే సమయంలో అదుపులోకి తీసుకున్నారు. నిందితుడి నుంచి రూ.2.40 లక్షల నగదు, కారు,సెల్ ఫోన్ స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. కాగా తనకు అప్పులు తీర్చే మార్గం తెలియక ఈ బెదిరింపునకు పాల్పడినట్టు నిందితుడు తెలిపారు.

వైసీపీ కార్యాలయ సిబ్బందికి జీతాలు నిల్

- రెండు నెలలుగా పెండింగ్
- మేనేజర్‌కు మూడు నెలలుగా అందని వేతనం
- రెండు నెలలుగా విద్యుత్ బిల్లు కూడా కట్టలేదని సమాచారం



ప్రభుత్వం నుంచి లీజుకు తీసుకున్న భూమిలో నిర్మించిన వైసీపీ కార్యాలయం

(విశాఖపట్నం-ఆంధ్రజ్యోతి) నగరంలోని వైఎస్ఆర్‌సీపీ కార్యాలయం గత మూడు రోజులుగా వెలవెలబోతోంది. ఎన్నికల్లో ఘోర పరాజయం చవి చూడడంతో నాయకులు కన్నెత్తి చూడడం లేదు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత ఎండాడలో రెండెకరాల ప్రభుత్వ భూమిని లీజు (ఏడాదికి కేవలం వెయ్యి రూపాయలు) ప్రాతిపదికన కేటాయించుకుని పార్టీ కార్యాలయం కోసం భారీ భవనం నిర్మించారు. కార్యాలయాన్ని చూసుకోవడానికి వాచ్‌మన్‌ను, మొక్కలకు నీరు పోయడానికి ఒకరిని, కార్యాలయాన్ని శుభ్రం చేయడానికి ఇద్దరిని, వచ్చే అతిథులకు టీ, కాఫీలు అందించడానికి ఇద్దరు పనివాళ్లను పెట్టుకున్నారు. వీరికి ఒక్కొక్కరికి రూ.7 వేలు నుంచి రూ.8 వేల జీతం ఇస్తున్నారు. అదే వారికి జీవనాధారం. ఉదయం 9 గంటలకు వచ్చి, సాయంత్రం ఆరు గంటల వరకూ అక్కడే ఉంటారు. ఇంకో పని చేసుకోవడానికి లేదు. అయితే వీరికి గత రెండు నెలలుగా జీతాలు ఇవ్వలేదు. పార్టీ కార్యాలయ నిర్వహణ బాధ్యత జిల్లా అధ్యక్షులు చూసుకోవాలి. మొదటి నుంచి దానిని అంతా భారంగానే భావిస్తూ వచ్చారు. ప్రస్తుత అధ్యక్షులు కోలా గురువులు తాను జీతాలు ఇచ్చే స్థితిలో లేనని ముందే చెప్పడంతో ఈ బాధ్యతను గాజువాకకు చెందిన దామా సుబ్బారావుకు అప్పగించారు. ఆయన వ్యక్తిగత కారణాలతో పార్టీ కార్యక్రమాలకు ఇటీవల హాజరుకావడం లేదు. దాంతో సిబ్బందికి జీతాలు లేవు. ఈ విషయాన్ని ఉత్తరాంధ్ర పార్టీ సమన్వయకర్త వైవీ సుబ్బారెడ్డి దృష్టికి తీసుకువెళ్లినా పెద్దగా పట్టించుకోలేదు. నాలుగు రోజుల నుంచి కార్యాలయానికి ఎవరూ రావడం లేదు. రెండు నెలలుగా జీతాలు లేవని, తమ పరిస్థితి ఏమిటో అర్థం కావడం లేదని కార్యాలయ సిబ్బంది వాపోతున్నారు. పార్టీ కార్యాలయానికి సెంట్రల్ ఆఫీసు ఒక మేనేజర్‌ను నియమించింది. ఆయనకు కూడా మూడు నెలలుగా జీతం ఇవ్వలేదని తెలిసింది. పార్టీ అధికారంలో ఉంటే ఈరోజు కాకపోతే రేపు అయినా ఇస్తారనే నమ్మకం పని వారిలో ఉండేది. ఇప్పుడు పార్టీ ఓడిపోవడం, నాయకులు ఎవరూ కార్యాలయం ముఖం చూడకపోవడంతో వారు లబోదిబోమంటున్నారు. జీతాలే కాకుండా టీ, కాఫీల కోసం తీసుకున్న పాలకు చెల్లించాల్సిన బిల్లులు కూడా పెండింగ్ ఉండిపోయాయి. ఈ భవనానికి మార్చి నెల వరకూ బిల్డర్ విద్యుత్ బిల్లు చెల్లించేవారు. అప్పగించేసిన తరువాత పార్టీయే కట్టుకోవలసి ఉంది. ఏప్రిల్ నుంచి ఆ బిల్లు కూడా చెల్లించలేదని తెలిసింది.

పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలి: డీఎస్పీ

పరవాడ, జూన్ 7: పర్యావరణ పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని పరవాడ డీఎస్పీ కేవీ సత్యనారాయణ పిలుపునిచ్చారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని విశాఖ ఫార్మాసిటీ ప్రాంగణంలో శుక్రవారం ఆయన మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో విశాఖ ఫార్మాసిటీ డీజీఎం (హెచ్ఆర్ విభాగం) గిరిధరరావుబక్షి, ఉద్యోగులు పాల్గొన్నారు.

చికెన్ ధరలు	
బ్యాగ్	రూ.లలో
రైతు ధర	125.00
లైవ్ ధర	145.00
విత్ స్కిన్	260.00
స్కిన్ లెస్	270.00

కోడి గుడ్లు (నెక్)	
వంద గుడ్లు	రూ.లలో
విశాఖపట్నం	455
విజయనగరం	459
శ్రీకాకుళం	459

నత్తనడకన 'జల్‌జీవన్' పనులు

- మండల వ్యాప్తంగా రూ.ఆరు కోట్ల మంజూరు
- 88 వర్కులకు కేవలం 18 మాత్రమే పూర్తి
- త్వరితగతిన పూర్తిచేసి నీటి కష్టాలు తీర్చాలని ఆయా గ్రామాల ప్రజలు వేడుకోలు



అంటిమానుజోర్లు గ్రామంలో ఏడాది క్రితం ఏర్పాటు చేసిన బోరు

గొలుగొండ, జూలై 7: ఇంటింటికీ తాగునీరు అందించాలన్న సంకల్పంతో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన జల్‌జీవన్ మిషన్ పనులు మండలంలో నత్తనడకన సాగుతున్నాయి. మొత్తం 88 వర్కులు మంజూరుకాగా, 18 మాత్రమే పూర్తయ్యాయి. మిగిలిన చోట పనులు ప్రారంభంకాని పరిస్థితులు నెలకొన్నాయి. దీంతో మండు వేసవిలో ఆయా గ్రామాల ప్రజలకు తాగునీటి కష్టాలు తప్పలేదు. మండలంలోని 27 పంచాయతీల్లోని 18 గ్రామాల్లో ఈ పథకంలో భాగంగా పనులు చేపట్టేందుకు ఆరు కోట్ల రూపాయలను మంజూరు చేశారు. ఈ నిధులతో 88 వర్కులు చేయాల్సి ఉండగా, వీటిలో పద్దెనిమిది పనులను మాత్రమే సంబంధిత అధికారులు పూర్తి చేశారు. రుత్తలపాలెం, కొత్తూరు, కరక, లింగంపేట,



గొలుగొండలో ఏడాదిగా వృథాగా ఉన్న పైప్‌లు

లింగందొరపాలెం, వెంట్రామపురంతో పాటు మరో పన్నెండు గ్రామాల్లో ఈ పనులు పూర్తయ్యాయి. పాతమల్లంపేట పంచాయతీ శివారు అంటిమానుజోర్లు గ్రామంలో గత ఏడాది ఈ పనుల్లో భాగంగా బోరు తవ్వారు. కానీ నేటికీ దానికి మోటారు బిగించలేదు. దీంతో ఆయా పరిధిలోని గ్రామాల వారికి తాగునీటి ఇబ్బందులు తప్పలేదు. త్వరితగతిన పనులు పూర్తి చేసి తాగునీరు అందించేలా చర్యలు చేపట్టాల్సిందిగా ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు. దీనిపై ఆర్‌డబ్ల్యూఎస్ జేఈ సుదీషణను వివరణ కోరగా, 18 గ్రామాల్లో జల్‌జీవన్ పనులు పూర్తిచేసి నితరంతరం ఇంటింటికీ తాగునీరు అందిస్తున్నామన్నారు. మిగిలిన 70 వర్కుల్లో 42 వర్కులు ప్రారంభించామన్నారు. మిగిలిన చోట ప్రారంభం కాలేదని చెప్పారు. డ్వాక్రా సంఘ సభ్యులతో కమిటీ ఏర్పాటు చేసి, బ్యాంకుల్లో ఖాతాలు ప్రారంభించామన్నారు. తద్వారా పనులు చేపడతామని తెలిపారు.

ఎలమంచిలిలో అధిక లోడు వాహనాల రాకపోకలు

- పోలీసు నిబంధనలు బేఖాతరు
- ఆందోళన చెందుతున్న పట్టణ వాసులు



ఎలమంచిలి ఫ్లై ఓవర్ బ్రిడ్జి పైనుంచి పట్టణంలోకి రాకపోకలు సాగిస్తున్న అధిక లోడు వాహనాలు

ఎలమంచిలి, జూన్ 7: పట్టణంలో అధిక లోడు వాహనాలు విచ్చలవిడిగా రాకపోకలు సాగిస్తుండడంతో స్థానికులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఇటీవల ప్రారంభించిన ఫ్లైఓవర్ బ్రిడ్జి పైనుంచి అధిక లోడుతో ఉన్న లారీలు పగలు, రాత్రి అని తేడా లేకుండా రాకపోకలు సాగిస్తున్నాయి. భారీ వాహనాలు పట్టణంలోకి అనుమతి లేదంటూ ఫ్లై ఓవర్ బ్రిడ్జి వద్ద పోలీసులు హెచ్చరిక బోర్డులను ఏర్పాటు చేశారు. అయినా ఆ హెచ్చరికలను వాహనదారులు బేఖాతర్ చేస్తున్నారు. నిబంధనలు కాదని అధిక లోడుతో లారీలు పట్టణం మీదుగా రాంబిల్లి వైపు రాకపోకలు సాగిస్తుండడంతో పట్టణ వాసులతో పాటు వాహనదారులు ఆందోళన చెందుతున్నారు. పగలు వచ్చిన వాహనాల కంటే చీకటి పడితే తర్వాత రెట్టింపుగా తిరుగుతున్నాయి. పోలీసు ఉన్నతాధికారులు నిబంధనలు ప్రకారం అధికలోడు వాహనాల రాకపోకలపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.



ఫ్లై ఓవర్ వద్ద పోలీసులు ఏర్పాటు చేసిన హెచ్చరిక బోర్డు

పచ్చిరొట్ట వేసుకుంటే ఎంతో మేలు

- జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మోహనరావు

అనకాపల్లి రూరల్, జూన్ 7: పచ్చిరొట్ట వేసుకుంటే రైతులకు ఎంతో మేలు చేకూరుతుందని వ్యవసాయ శాఖ జిల్లా అధికారి జి.మోహనరావు తెలిపారు. జిల్లాలోని 24 మండలాల్లో వివిధ రైతుభరోసా కేంద్రాల ద్వారా 50 శాతం రాయితీపై 373 క్వింటాళ్ల జనుము, 559 క్వింటాళ్ల జీలుగ, 124 క్వింటాళ్ల పిల్లిపెసర విత్తనాలు సరఫరా చేస్తున్నామన్నారు. జనుము, జీలుగ కిలో 44 రూపాయలకు పంపిణీ చేస్తున్నామన్నారు. అలాగే పిల్లిపెసర కిలో 67 రూపాయలకు రాయితీపై రైతు భరోసా కేంద్రాల్లో అందిస్తున్నట్టు చెప్పారు. పచ్చిరొట్ట పైరును వరి పంట వేసుకునే ముందు మే, జూన్ నెలల్లో విత్తుకుని, పూత దశకు వచ్చే సమయంలో తొలకరి వర్షాలు పడ్డాక వెంటనే పొలంలో కలియదున్నాలని సూచించారు. పచ్చిరొట్ట విత్తనాలను నీటిలో 24 గంటల సేపు నానబెట్టి విత్తుకోవడం వల్ల మొలక బాగా వస్తుందన్నారు. జనుము వేసుకున్నట్లయితే ఎకరాకు 20 నుంచి 25 కిలోల విత్తనాన్ని, జీలుగ 12 నుంచి 15 కిలోల విత్తనాన్ని, పిల్లిపెసర ఐదు నుంచి ఆరు కిలోల విత్తనాన్ని విత్తుకోవాలన్నారు. జనుము ఎకరానికి నాలుగు నుంచి ఆరు టన్నుల పచ్చిరొట్ట ఎరువును ఇస్తుందని చెప్పారు. దీనిద్వారా 40 కిలోల నత్రజని, ఆరు కిలోల భాస్వరం, 25 కిలోల పొటాషియం నేలకు లభిస్తుందన్నారు. జీలుగ ఎకరానికి ఆరు నుంచి ఎనిమిది టన్నుల పచ్చిరొట్ట ఎరువును ఇస్తుందన్నారు. దీనిద్వారా 30 కిలోల నత్రజని, ఎనిమిది కిలోల భాస్వరం, 25 కిలోల పొటాషియం నేలకు లభిస్తుందన్నారు. విస్తారమైన నేలలు, చౌడు భూముల్లో కూడా బాగా పెరుగుతుందన్నారు. పిల్లిపెసర ఎకరానికి సుమారు రెండు నుంచి నాలుగు టన్నుల పచ్చిరొట్ట ఎరువును ఇస్తుందన్నారు. దీని ద్వారా 18 కిలోల నత్రజని, 25 కిలోల భాస్వరం, 13 కిలోల పొటాషియం నేలకు లభిస్తుందన్నారు. నేలలో నీటి నిల్వలు, నీటి ఎద్దడి ఉన్నా తట్టుకుంటుందని ఆయన వివరించారు.

డిగ్రీ కళాశాలలో నూతన కోర్సులు

- బీఎస్సీ జువాలజీ, బీఏ హిస్టరీ ఆనర్స్‌కు అనుమతి

ఎలమంచిలి, జూన్ 7: స్థానిక గురజాడ అప్పారావు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరం నుంచి నూతన కోర్సులకు అనుమతి లభించిందని ప్రిన్సిపాల్ డాక్టర్ పి.చంద్రశేఖర్ తెలిపారు. కళాశాలలో బీఎస్సీ జువాలజీ, బీఏ హిస్టరీ ఆనర్స్ కోర్సులకు అనుమతి వచ్చిందన్నారు. ఇప్పటివరకు బీఏ ఎకనామిక్స్, బీకాం కంప్యూటర్స్, అప్లికేషన్స్, బీఎస్సీ, కెమిస్ట్రీ, బోటనీ, కంప్యూటర్స్ కోర్సులను నిర్వహిస్తున్నామని చెప్పారు. నూతనంగా మంజూరైన రెండు కోర్సులతో కలిసి ఏడు కోర్సులకు చేరిందన్నారు. ఈ విద్యా సంవత్సరానికి సంబంధించి ఈ నెల 18వ తేదీ నుంచి అడ్మిషన్ల నమోదు ప్రారంభమవుతుందన్నారు. కళాశాలలో చేరాలనుకునే విద్యార్థులు హెల్ప్ డెస్క్‌ను వినియోగించుకోవాలని ఆయన కోరారు.

గంటాకు టీడీపీ నేతల అభినందనలు



గంటా శ్రీనివాసరావుకు సాయిబాబా చిత్రపటాన్ని బహూకరిస్తున్న దృశ్యం

తుమ్మపాల, జూన్ 7: సార్వత్రిక ఎన్నికల్లో భీమిలి నుంచి అత్యధిక మెజారిటీతో గెలుపొందిన మాజీ మంత్రి గంటా శ్రీనివాసరావును మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు నాయకులతో కలిసి ఆయన నివాసంలో శుక్రవారం కలిశారు. ఈ మేరకు గంటా శ్రీనివాసరావుకు సాయిబాబా చిత్రపటాన్ని బహూకరించి దుశ్శాలువలతో సత్కరించి అభినందించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు బత్తుల తాతయ్యబాబు, అనకాపల్లి పట్టణ అధ్యక్షుడు డాక్టర్ కేకేవీఏ నారాయణ రావు, పట్టణ ప్రధాన కార్యదర్శి కోట్ని రామకృష్ణదొర తదితరులు పాల్గొన్నారు.

కేజీహెచ్‌కు సీఎస్ఆర్ నిధులు

- సుమారు రూ.20 కోట్లతో వార్డులు, క్యాజువాల్టీల్లో సదుపాయాలు
- మరో రూ.10 కోట్లతో సంక్షేమ వసతి గృహాల్లో సదుపాయాలు
- సజావుగా ఎన్నికల ప్రక్రియ
- పాత్రికేయుల సహకారం మరువలేనిది
- కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్, పక్కన సీపీ, జేసీ

విశాఖపట్నం, జూన్ 7 (ఆంధ్రజ్యోతి): వివిధ పరిశ్రమలు, వ్యాపార సంస్థలు సీఎస్ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) కింద అందించిన నిధుల నుంచి సుమారు రూ.30.82 కోట్లు వెచ్చించి కేజీహెచ్, సంక్షేమ వసతి గృహాలు అభివృద్ధి చేశామని కలెక్టర్ డాక్టర్ ఎ.మల్లికార్జున తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వేలాది మందికి వైద్యం అందించే కేజీహెచ్‌లో రూ.18 కోట్లతో అనేక వార్డులు, క్యాజువాల్టీల్లో మౌలిక వసతులు కల్పించామన్నారు. ఎంఆర్ఐ, సీటీ స్కాన్ ఇతర పరీక్షలకు కొత్త మిషనరీ తెప్పించామని, రోగుల కోసం బ్యాటరీ వాహనాలు సమకూర్చామన్నారు. హెచ్‌పీసీఎల్ సహకారంతో రూ.రెండు కోట్లతో బర్న్స్ వార్డును ఆధునికీకరించడానికి ప్రతిపాదించామన్నారు. అలాగే సాంఘిక, బీసీ సంక్షేమ శాఖ పరిధిలో ఉన్న 23 వసతి గృహాల్లో విద్యార్థులకు అవసరమైన మేరకు పూర్తిస్థాయి వసతుల కల్పనకు రూ.10.82 కోట్లు ఖర్చు చేశామన్నారు. జిల్లాలో పేదలకు వైద్యం, ఇతరత్రా సాయం అందించడానికి సంజీవని నిధి ఏర్పాటుచేశామన్నారు. భవిష్యత్తులో ఆదాయం పెంచుకునేందుకు యంత్రాంగం ఆధ్వర్యంలో నాలుగు పెట్రోల్ బంకులు ఏర్పాటు చేస్తామన్నారు.

గత ఏడాది చేపట్టిన ఓటర్ల జాబితా సవరణ నుంచి మూడు రోజుల క్రితం ముగిసిన ఎన్నికల ప్రక్రియ వరకు అంతా సజావుగా సాగిందని కలెక్టర్ ఎ.మల్లికార్జున అన్నారు. ఎక్కడైనా లోపాలు ఉంటే పత్రికలు వెంటనే వెలుగులోనికి తీసుకురావడంతో చర్యలు తీసుకునేందుకు ఆస్కారం ఏర్పడిందన్నారు. ఎన్నికల నిర్వహణలో ఓటర్లు, అన్ని పార్టీల నేతలు, అధికారులు, సిబ్బంది సహకరించారన్నారు. ముఖ్యంగా జర్నలిస్టుల సహకారం మరువలేనిదని కొనియాడుతూ ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు తెలిపారు. సమాజానికి అన్ని విధాలుగా సేవలు అందిస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి జిల్లా యంత్రాంగం తరఫున అనేక విధాలుగా కృషిచేశామని, భవిష్యత్తులో మరిన్ని కార్యక్రమాలు చేపడతామని వెల్లడించారు. గత ఏడాది జర్నలిస్టులకు ఆరోగ్య బీమా ప్రీమియం చెల్లించామని, ఉచిత వైద్యపరీక్షలు చేపట్టామన్నారు. వచ్చే నెల ఒకటో తేదీ నుంచి అపోలో ఆస్పత్రిలో జర్నలిస్టుతోపాటు జీవిత భాగస్వామికి ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహిస్తామని ప్రకటించారు. దీనికి సంబంధించి జిల్లా పౌర సంబంధాల అధికారి షెడ్యూల్ ఖరారు చేస్తారన్నారు. జర్నలిస్టులకు వచ్చే ఆగస్టు ఒకటో తేదీ నుంచి ఆరోగ్య బీమా ప్రీమియం చెల్లించేందుకు నిధి ఏర్పాటుచేశామని తెలిపారు. అర్హులైన పాత్రికేయులకు ఇళ్ల స్థలాలకు రెండు, మూడు చోట్ల భూమి గుర్తించి రేటు ఖరారుచేశామన్నారు. అయితే కొత్త ప్రభుత్వం విధానాలకు అనుగుణంగా ఇళ్ల స్థలాలకోసం కార్యాచరణ రూపొం దిస్తామన్నారు. సిటీ పోలీస్ కమిషనర్ రవిశంకర్ అయ్యనార్ మాట్లాడుతూ సార్వత్రిక ఎన్నికల నిర్వహణలో మీడియా ప్రశంసనీయమైన పాత్ర పోషించిందన్నారు. విలేకరుల సమావేశంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, నియోజకవర్గ ఆర్వోలు హుస్సేన్ సాహెబ్, భాస్కరరెడ్డి, లక్ష్మారెడ్డి, అఖిల, శేషశైలజ, సీతారామమూర్తి, డీపీఆర్వో ఎస్వీ రమణ పాల్గొన్నారు.

నారా లోకేశ్‌ను కలిసిన అనిత



నారా లోకేశ్‌తో ఎమ్మెల్యే అనిత

నక్కపల్లి, జూన్ 7: టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్‌ను శుక్రవారం ఉండవిల్లిలోని ఆయన నివాసం వద్ద పాయకరావుపేట ఎమ్మెల్యే వంగలపూడి అనిత మర్యాద పూర్వకంగా కలిశారు. మంగళగిరి నుంచి నారా లోకేశ్ భారీ మెజారిటీతో గెలుపొందడంతో అనిత పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పాయకరావుపేట నుంచి రెండోసారి రికార్డు స్థాయి మెజారిటీతో గెలిచిన అనితను కూడా లోకేశ్ అభినందించారు.

పాఠ్య పుస్తకాలకు రికార్డులు పక్కాగా ఉండాలి

- డీఈవో వెంకటలక్ష్మమ్మ



పాఠ్య పుస్తకాలను పరిశీలిస్తున్న డీఈవో

కశింకోట, జూన్ 7: పాఠ్య పుస్తకాలకు సంబంధించి రికార్డులన్నీ పక్కాగా ఉండాలని జిల్లా విద్యా శాఖాధికారి వెంకటలక్ష్మమ్మ స్పష్టం చేశారు. కశింకోట జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలకు వచ్చిన నోట్, పాఠ్య పుస్తకాలను శుక్రవారం పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ మండలంలో 43 ప్రాథమిక, మూడు ప్రాథమికోన్నత, 12 ఉన్నత పాఠశాలలకు కలిపి మొత్తం 33,155 నోట్ పుస్తకాలు వచ్చాయన్నారు. ఒకటి నుంచి పదో తరగతి వరకు పాఠ్య పుస్తకాలు 90 శాతం మేరకు వచ్చినట్టు ఆమె చెప్పారు. అలాగే మండలం మొత్తం ఒకటి నుంచి పదో తరగతి విద్యార్థినీ, విద్యార్థులకు 9,530 జతల షూస్ వచ్చాయన్నారు. 2024 విద్యా సంవత్సరానికి సరిపడా మొత్తం పుస్తకాలన్నీ సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో వై.వెంకటేశ్వరరావు, ఎంఈవో-2 కేఎస్ఎన్.మూర్తి, ప్రధానోపాధ్యాయుడు ఎంఆర్‌వీ.అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

బాలికా సాధికారతకు 'సింహాద్రి' కృషి అమోఘం

- ఆర్ఐఎన్ఎల్ డైరెక్టర్ (పర్సనల్) సురేష్ చంద్రపాండే



జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న ఆర్ఐఎన్ఎల్ డైరెక్టర్

పరవాడ, జూన్ 7: బాలికా సాధికారత కోసం సింహాద్రి ఎన్టీపీసీ చేస్తున్న కృషి అమోఘమని ఆర్ఐఎన్ఎల్ డైరెక్టర్ (పర్సనల్) సురేష్ చంద్రపాండే ప్రశంసించారు. దీపాంజలి నగర్ శకుంతల ఆడిటోరియంలో శుక్రవారం ఏర్పాటు చేసిన సింహాద్రి బాలికా సాధికారత మిషన్-2024 ముగింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింహాద్రి సీఎస్ఆర్ కార్యక్రమాల ద్వారా బాలికా సాధికారత కోసం చేస్తున్న కృషిని అభినందించారు. నిర్వాసిత గ్రామాలకు చెందిన 120 మంది బాలికలను ఎంపిక చేసి, వారికి నెల రోజుల పాటు వివిధ అంశాలపై శిక్షణ ఇవ్వడం సంతోషకరమన్నారు. కాగా, విద్యార్థినుల నృత్య ప్రదర్శనలు ఆహూతులను ఆకట్టుకున్నాయి. శిక్షణ పొందిన విద్యార్థినులను సీజీఎం సంజయ్‌కుమార్ సిన్హా అభినందించారు. కార్యక్రమంలో వివిధ విభాగాల జీఎంలు ఏజీఎంలు, ఉద్యోగులు పాల్గొన్నారు.

జిల్లా క్రీడాభారతి అధ్యక్షుడిగా శ్రీనివాసరావు

చోడవరం, జూన్ 7: జిల్లా క్రీడాభారతి నూతన కార్యవర్గం శుక్రవారం ఎన్నికైంది. క్రీడాభారతి జిల్లా అధ్యక్షుడిగా చోడవరం ఉషోదయ కళాశాల వైస్ ప్రిన్సిపాల్ కె.శ్రీనివాసరావు నియమితులయ్యారు. ప్రధాన కార్యదర్శిగా ఆర్.నాగేశ్వరరావు, ఉపాధ్యక్షునిగా కె.నాగేశ్వరరావు, సంయుక్త కార్యదర్శిగా చిన్ని వీరాంజనేయులు, కోశాధికారిగా పుల్లేటి మారుతి, సభ్యులుగా వర్మ, సాయిలక్ష్మి, చంద్రశేఖర్ నియమితులయ్యారు. రాష్ట్ర క్రీడాభారతి అధ్యక్షులు మాణిక్యాలరావు, ఉపాధ్యక్షులు వేణు, ప్రసాదరాజుల ఆధ్వర్యంలో ఈ నూతన కార్యవర్గం ఏకగ్రీవంగా ఎన్నికైంది.

గురుకులం డార్మిటరీ ప్రారంభం

నక్కపల్లి, జూన్ 7: స్థానిక డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ గురుకులం కిచెన్ కమ్ డైనింగ్ హాలును గురుకులాల జిల్లా కో-ఆర్డినేటర్ రూపవతి, ప్రిన్సిపల్ కేఎస్ రత్నకుమారి శుక్రవారం ప్రారంభించారు. ఈ హాలు పూర్తిగా పాడవడంతో మరమ్మతులు చేయించారు. ఈ సందర్భంగా రూపవతి మాట్లాడుతూ కొత్తగా అందుబాటులోకి తెచ్చిన కిచెన్, డైనింగ్, డార్మిటరీలతో ఇక సమస్యలు వుండవని చెప్పారు.

ఏయూలో విగ్రహం మాటేమిటో?

... 5వ పేజీ తరువాయి

ప్రసాదరెడ్డి వైఎస్ఆర్‌సీపీకి ప్రధాన వ్యూహకర్తగా మారిపోయారు. ఉత్తరాంధ్ర పార్టీ బాధ్యతలు చేపట్టిన ఎంపీ విజయసాయిరెడ్డికి ఈ ప్రాంతంపై పట్టు లేకపోవడంతో విద్యావంతుడైన ప్రసాదరెడ్డిపై ఆధారపడ్డారు. అదే అదునుగా వీసీ చక్రం తిప్పారు. పార్టీలో నాయకులపై నివేదికలు ఇవ్వడం, జీవీఎంసీ ఎన్నికల్లో టికెట్ల ఖరారు, ఆ తరువాత నామినేటెడ్ పోస్టులు ఎవరికి ఇవ్వవచ్చు..అనే అంశాలపై ఆయనే ఫీడ్ బ్యాక్ ఇచ్చేవారు. పార్టీ జయాపజయాలపై విద్యార్థులతో సర్వేలు చేయించి నివేదికలు పంపేవారు. ఏయూను రాజకీయ కేంద్రంగా మార్చేశారు. గత ఏడాది చివరిలో ఆయన పదవీకాలం పూర్తవుతున్న తరుణంలో ఏయూలో రిజిస్ట్రార్ కార్యాలయం వద్ద గతంలో ఏర్పాటుచేసిన వైఎస్ఆర్ విగ్రహం స్థానంలో కొత్తగా భారీ కాంస్య విగ్రహం ఏర్పాటు చేయించారు. ఇదంతా గత ఏడాది జూలైలో జరిగింది. విగ్రహానికి అంతా పూలమాలలు వేసి నివాళులు అర్పించేందుకు వీలుగా చుట్టూ రెయిలింగ్ నిర్మించారు. ప్రసాదరెడ్డి వీసీ అయినప్పటి నుంచి వైఎస్ జయంతి, వర్ధంతి సందర్భంగా కార్యక్రమాలు నిర్వహించేవారు. జగన్ పుట్టినరోజు నాడు ఆ విగ్రహం ముందే కేక్ కట్ చేసేవారు. వాటిపై పత్రికల్లో వార్తలు వచ్చినా పట్టించుకునేవారు కాదు. వైసీపీ కోసం పనిచేసిన వీసీని సాగనంపడంతో పాటు క్యాంపస్‌లో వైఎస్ విగ్రహాన్ని తొలగించాలని విద్యార్థి సంఘాల నేతలు డిమాండ్ చేస్తున్నారు.

విస్సన్నపేటపై విచారణ?

... 5వ పేజీ తరువాయి

సుమారు 300 ఎకరాలు ప్రభుత్వ బంజరు, డీపట్టా భూములు, కొండలు, వాగులు, గోర్జులు, పంట కాలువలు ఉన్నాయి. రెవెన్యూ రికార్డుల ప్రకారం 195/2 సర్వే నంబరులో 49.66 ఎకరాలు రంగబోలు గెడ్డగా నమోదైంది. ఇక్కడి ప్రభుత్వ భూముల్లో వందల ఎకరాలను గతంలో ప్రభుత్వాలు కొంతమంది ఎస్సీ, ఎస్టీలకు సాగు కోసం పట్టాలు అందజేశాయి. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక ఈ ఖాళీ భూములపై వైసీపీ నేతల కన్ను పడింది. అనుకున్నదే తడవుగా రంగంలోకి దిగి భారీ రియల్ ఎస్టేట్ వెంచర్ వేసేందుకు సిద్ధమయ్యారు. జిల్లాకు చెందిన మంత్రి అనుచరుడు, వైసీపీ జిల్లా ముఖ్యనేత ఆధ్వర్యంలో వింటేజ్ రిసార్ట్స్ పేరుతో రియల్టర్లను రంగంలోకి దించి పనులు ప్రారంభించారు. వాస్తవానికి ఒక రియల్ ఎస్టేట్ సంస్థ వెంచర్ వేయాలంటే ముందుగా పంచాయతీ, రెవెన్యూ అధికారుల అనుమతితో పాటు తప్పనిసరిగా వీఎంఆర్‌డీఏ అప్రూవల్ తీసుకొని పనులు ప్రారంభించాలి. కానీ మంత్రి అండతో రియల్ వ్యాపారి అనుమతులు లేకుండానే పనులు చేపట్టారు. ప్రభుత్వ కొండ వాగులు, గోర్జులు, ఇతర డీపట్టా భూములను కబ్జా చేశారు. దీనికి టీడీపీ, జనసేన నాయకులు అడ్డు చెప్పడంతో గ్రామంలోని వైసీపీ కార్యకర్తలను తెరపైకి తెచ్చి, ఏళ్ల కిందటే తమకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందని చెప్పించారు. ఈ వ్యవహారం వెనుక వైసీపీ పెద్దలు ఉండడంతో రెవెన్యూ అధికారులు అడ్డు చెప్పలేదు. దీంతో ప్రభుత్వ, డీపట్టా భూములు, కొండలు, గోర్జులు, పంట కాలువలను కలిపేసుకున్నారు. ఎక్స్‌కవేటర్లు, పొక్లెయినర్లతో పచ్చని కొండలను పిండి చేసిన వైసీపీ నేతలు గ్రావెల్‌ను కూడా యథేచ్ఛగా విక్రయించి సొమ్ము చేసుకున్నారు.దీనిపై ఎవరెన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకోకుండా రోడ్లు వేసేశారు.

స్పందించని యంత్రాంగం

విస్సన్నపేటలో ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురయ్యాయనే విషయాన్ని 'ఆంధ్ర జ్యోతి' వెలుగులోకి తెచ్చింది. దీనిపై టీడీపీ, జనసేన నాయకులు నాడు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా కలెక్టర్‌కు, ఆ తరువాత కొత్తగా ఏర్పడిన అనకాపల్లి జిల్లా కలెక్టర్‌కు అనేకసార్లు ఫిర్యాదులు చేశారు. అయినా వారు కనీసం పట్టించుకోలేదు. చివరకు లోకాయుక్త సుమోటోగా స్వీకరించి విచారణకు ఆదేశించడంతో మొక్కుబడిగా విచారణ జరిపిన రెవెన్యూ అధికారులు కేవలం 5.39 ఎకరాలకు ప్రభుత్వ భూమిగా బోర్డు ఏర్పాటుచేసి చేతులు దులుపుకున్నారు. ఈ భూముల విషయంలో విచారణ నివేదికను రెవెన్యూ అధికారులు గోప్యంగా ఉంచి, వైసీపీ నేతలకు సహకరించారనే విమర్శలు వెల్లువెత్తాయి.

అధ్వాన దారులతో అవస్థలు

... 5వ పేజీ తరువాయి



దిబ్బవీధిలో రోడ్డును తవ్వేసిన దృశ్యం

వీలుగా చేపట్టిన పైపులైన్ల నిర్మాణ పనులు ఇప్పటికీ సా...గు..తూనే ఉన్నాయి. గవరపాలెంలోని నిదానందొడ్డి రిజర్వాయర్ నుంచి సంతోషిమాత ఆలయం రోడ్డు, దిబ్బవీధి, అగ్గిమర్రి చెట్టు వరకు పైపులైన్ల నిర్మాణ పనుల్లో భాగంగా మూడు నెలల క్రితం సిమెంట్ రోడ్డును తవ్వేసి పైపులైన్లు నిర్మించి తవ్విన మట్టిని పైపులైన్లపై పూడ్చేశారు. తూతూమంత్రంగా పనులు చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు సందర్భాల్లో వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇళ్ల ముందు పైపులైన్ కోసం తవ్విన గోతుల్లో బండరాళ్లు వేసి వదిలేయడంతో ప్రమాదాలకు గురవుతున్నారు. పట్టణంలోని పలుచోట్ల ఇదే మాదిరిగా రోడ్లను పట్టించుకోలేదు. ఈ విషయమై జీవీఎంసీ డీఈ వేణుగోపాలరావు వద్ద ప్రస్తావించగా ఎన్నికల కోడ్ కారణంగా కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించడం సాధ్యం కాలేదన్నారు. గవరపాలెం రిజర్వాయర్ నుంచి అగ్గిమర్రి చెట్టు వరకు పైపులైన్ నిర్మాణంలో భాగంగా దెబ్బతిన్న రహదారిని కొద్దిరోజుల వ్యవధిలో మరమ్మతులు చేయిస్తామన్నారు. పైపులైన్ నిర్మాణం తర్వాత నీటిని వదిలినప్పుడు లీక్‌లు, పగుళ్లను పరిశీలించేందుకు సీసీ రోడ్డు వేయలేదని, ప్రస్తుతం ఎలాంటి సమస్యలు లేవని, రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు.

జీలుగు విత్తనాలు పుచ్చిపోయాయ్

... 5వ పేజీ తరువాయి

మండిపడుతున్నారు. నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని కోరుతున్నారు.

వరి విత్తనాలకు ఎదురుచూపులు

ఖరీఫ్ ఆరంభమవుతున్నా వరివిత్తనాల సరాఫరాపై అధికారులు స్పందించడం లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికే చెరువుల కింద పొలాల్లో ఆకుమడులను సిద్ధం చేసుకున్నామని, ఏటా జూలైలో వరినాట్లు వేస్తామని చెబుతున్నారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నాయని, ఈ దశలో వరి విత్తనాలు సరాఫరా చేయకపోతే సమయానికి ఆకు లభించే పరిస్థితి ఉండదంటున్నారు. గత ఏడాది కూడా మండలంలో అరకొరగా వరి విత్తనాలను సరఫరా చేశారని గుర్తుచేస్తున్నారు. ముఖ్యంగా ఆర్‌జేఎల్ రకం సక్రమంగా పంపిణీ చేయలేదని గుర్తుచేస్తున్నారు.

ఖాయిలా దిశగా తాండవ షుగర్స్ !

... 5వ పేజీ తరువాయి

సందర్భంగా హామీ ఇచ్చిన వైసీపీ అధినేత జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత అధ్యయనానికి క్యాబినెట్ సబ్ కమిటీ వేసి చేతులు దులుపుకున్నారు. దీంతో ఫ్యాక్టరీ నిర్వహణకు నిధుల్లేక 2021-22 నుంచి క్రషింగ్ నిలిచిపోయింది. అప్పటి నుంచి ఫుల్ టైమ్, సీజనల్ ఎన్ఎంఆర్‌లుగా పనిచేస్తున్న సుమారు 300 మంది కార్మికులు ఉపాధి కోల్పోయారు. ఫ్యాక్టరీ నుంచి రావాల్సిన జీతాల బకాయిలు అందకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో అవస్థలు పడుతున్నారు. కుటుంబ పోషణకు భవన నిర్మాణ కార్మికులుగా, షాపులు, హోటళ్లలో పనివారిగా మారారు.

నిరుపయోగంగా ఆటోమేషన్ ఎక్విప్‌మెంట్

తాండవ షుగర్స్‌లో ఆధునిక యంత్రాలు లేక పంచదార ఉత్పత్తి ఖర్చు పెరిగింది. ఉత్పత్తిలో వృథాను తగ్గించేందుకు 2015లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియాలో భాగంగా ఆటోమేషన్ ఎక్విప్‌మెంట్‌ను రూ.6.31 కోట్లతో ఏర్పాటుచేసింది. ఆ తరువాత ఫ్యాక్టరీ ఆర్థిక పరిస్థితి పడిపోయి నిర్వహణ భారం కావడం, ఏటా చెరకు క్రషింగ్ తగ్గుతూ వచ్చింది. ఫలితంగా ఫ్యాక్టరీలో ఏర్పాటుచేసిన ఆటోమేషన్ ఎక్విప్‌మెంట్ నిరుపయోగంగా మారింది.

ఆధునికీకరణతోనే అభివృద్ధి

తాండవ చక్కెర కర్మాగారం ఆర్థికంగా గట్టెక్కాలంటే ఆధునికీకరణ ఒక్కటే మార్గమని యాజమాన్యం గుర్తించింది. కేవలం పంచదార ఉత్పత్తి మాత్రమే జరగడంతో నష్టాలు ఎదురవుతున్నాయని, ఉప ఉత్పత్తులైన కో-జనరేషన్ ప్లాంట్, బాట్లింగ్, డిస్టలరీ ఏర్పాటుకు సాయం కోరుతూ సుమారు రూ.7 కోట్ల అంచనాతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి నివేదించింది. అయినా వైసీపీ ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు. గత మూడు సీజన్లలో ఫ్యాక్టరీ పనిచేయక యంత్రాలు తుప్పపట్టి పాడైన ప్రస్తుత తరుణంలో ఫ్యాక్టరీని తిరిగి రన్నింగ్‌లో పెట్టాలంటే కొత్త యంత్రాలు సమకూర్చాలని కార్మికులు చెబుతున్నారు. లేదంటే ఖాయిలా దశకు చేరుకుని శాశ్వతంగా మూతపడే ప్రమాదముందంటున్నారు.

కొనసాగుతున్న కూటమి శ్రేణుల సంబరాలు



పాయకరావుపేటలో కేక్ కట్ చేస్తున్న కూటమి నాయకులు



రాంబిల్లి: ఎమ్మెల్యే సుందరపును సత్కరిస్తున్న ప్రజాప్రతినిధులు

పాయకరావుపేట, జూన్ 7: సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధించిన ఎమ్మెల్యే వంగలపూడి అనిత, ఎంపీ సీఎం.రమేశ్ ఆధ్వర్యంలో పాయకరావుపేట అభివృద్ధికి సమిష్టి కృషిచేద్దామని జనసేన పార్టీ నాయకులు తోట నగేశ్ అన్నారు. శుక్రవారం ఎన్డీఏ కూటమి కార్యాలయంలో తెలుగుదేశం, జనసేన, బీజేపీ నాయకులు కేక్ కట్ చేసి, సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా తోట నగేశ్ మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ అరాచక పాలన అంతమొందించేందుకు ప్రజలు కసిగా ఓటేశారన్నారు. కూటమికి ఆక్సిజన్ ఇచ్చింది పవన్‌కల్యాణ్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పెదిరెడ్డి చిట్టిబాబు, పట్టణ అధ్యక్షుడు పెదిరెడ్డి శ్రీను, టీడీపీ నాయకులు బొంది కాశీవిశ్వనాథం, కంకిపాటి వెంకటేశ్వరరావు, ఎం.రమాకుమారి, జనసేన నాయకులు పాకలపాటి రవిరాజు, దేవవరపు రఘు, జగ్గన్నదొర, ఆచంట దొర, నారపురెడ్డి పద్మ, దేవాది మంగాదేవి, బీజేపీ నాయకులు కువల కుమార్, కూటమి కార్యకర్తలు పాల్గొన్నారు.

సుందరపునకు అభినందనల వెల్లువ

రాంబిల్లి: ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్‌ను అచ్యుతాపురంలోని ఆయన నివాసంలో గోకివాడ ఎంపీటీసీ సభ్యుడు అల్లవరపు నాగేశ్వరరావు, కొత్తూరు సర్పంచ్ సర్పంచ్ నానేపల్లి సాయివరప్రసాద్ శుక్రవారం కలిసి ఘనంగా సత్కరించారు. అలాగే వాడనర్సాపురానికి చెందిన ఆర్టిస్ట్ సూరాడ గోవింద్ ఎమ్మెల్యే విజయకుమార్ జనసేన అధ్యక్షుడు పవన్‌కల్యాణ్‌తో కలిసి ఉన్నట్టు గీసిన చిత్రపటాన్ని అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు.

మార్కెట్లో స్వీట్లు పంపిణీ

ఎలమంచిలి: ఎలమంచిలి ఎమ్మెల్యేగా సుందరపు విజయకుమార్ విజయం సాధించడంతో జనసేన పార్టీ కోర్ కమిటీ ప్రతినిధి గుర్రాల శేఖర్ ఆధ్వర్యంలో శుక్రవారం మార్కెట్లో స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబరు గుర్రాల నగేష్ పాల్గొన్నారు.

వేసవి సెలవుల్ని సద్వినియోగం చేసుకున్న విద్యార్థులు

అచ్యుతాపురం తహసీల్దార్ సరోజిని... గ్రంథాలయాల్లో ముగిసిన వేసవి విజ్ఞాన శిక్షణ శిబిరాలు

అచ్యుతాపురం, జూన్ 7: విద్యార్థులు ఈ వేసవి సెలవులను సద్వినియోగం చేసుకోవడం సంతోషించదగ్గ విషయమని తహసీల్దార్ సరోజిని అన్నారు. స్థానిక గ్రంథాలయంలో శుక్రవారం జరిగిన వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ఈ శిబిరంలో విద్యార్థులు వివిధ రంగాల్లో ప్రత్యేక శిక్షణ పొంది సెలవు దినాలను సద్వినియోగం చేసుకున్నారన్నారు. అనంతరం వివిధ పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో అచ్యుత విద్యా సంస్థల కరస్పాండెంట్ పల్లి శేషగిరిరావు, మారిశెట్టి వెంకట అప్పారావు, గ్రంథాలయాధికారి బి. కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

ఎలమంచిలిలో.. విద్యార్థి దశ నుంచే ఉన్నత లక్ష్యాన్ని నిర్దేశించుకోవాలని స్థానిక పౌర సేవా సంఘం అధ్యక్షుడు పుల్లా వెంకట్రావు సూచించారు. శుక్రవారం స్థానిక శాఖ గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ముగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. విశ్రాంత కలెక్టరు స్వర్గీయ ఐఎస్.రావు జ్ఞాపకార్థం ఆయన కుమార్తె అనురాధ ఆర్థిక సాయంతో విద్యార్థులకు నిర్వహించిన పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన విశ్రాంత ఉపాధ్యాయుడు వై.అప్పారావు, పీడీ కొరారు దుర్గారావులను అభినందించారు. కార్యక్రమంలో విశ్రాంత అధ్యాపకులు ఆడారి పూరి జగన్నాథం, విశ్రాంత ఉపాధ్యాయులు అబ్దుల్లా, గ్రంథాలయాధికారి ఆనంద్ సిబ్బంది రాజేశ్వరి పాల్గొన్నారు.

పాయకరావుపేటలో.. స్థానిక శాఖా గ్రంథాలయంలో విద్యార్థులకు నిర్వహిస్తున్న విజ్ఞాన వేసవి శిక్షణ తరగతులు శుక్రవారం ఘనంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జడ్పీ బాలికోన్నత పాఠశాల హెచ్ఎం డీఎస్.భవాని వివిధ పోటీల్లో ప్రతిభ కనబర్చిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. అదేవిధంగా విద్యార్థులకు శిక్షణ ఇచ్చిన రిసోర్స్‌పర్సన్స్‌ను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎన్‌వీఎస్.ఆచార్యులు, సీతారామయ్య, అమృతరావు, ఆర్‌వీ.రత్నం, యోగా టీచర్ ప్రసాద్, సూర్యనారాయణ, తాళ్లరావు, ఇన్‌చార్జి లైబ్రేరియన్ వామాల లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు.



కశింకోట: తాళ్లపాలెంలో విజేతలకు బహుమతులు అందజేసిన దృశ్యం

సబ్బవరంలో.. గ్రంథాలయాలు దేవాలయాలతో సమానమని స్థానిక ఎస్ఐ శంకరరావు అన్నారు. స్థానిక శాఖ గ్రంథాలయంలో నెల రోజులుగా నిర్వహిస్తున్న వేసవి శిక్షణ శిబిరం శుక్రవారంతో ముగిసింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎస్ఐ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం పలు పోటీల్లో విజేతలకు బహుమతులు అందజేశారు. గ్రంథాలయాధికారిణి వి.శిరీష ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ప్రభుత్వ ఆసుపత్రి సీహెచ్‌సీ స్వర్ణలత, రిటైర్డ్ అగ్రికల్చర్ డీడీ పీడీవీ రత్నకుమార్, చందు, సతీష్ పాల్గొన్నారు.

కశింకోటలో.. మండలంలోని తాళ్లపాలెం శాఖ గ్రంథాలయంలో మే 15 నుంచి జూన్ 7వ తేదీ వరకు జరిగిన వేసవి విజ్ఞాన శిబిరాల ముగింపు కార్యక్రమం శుక్రవారంతో ముగిసింది. ఈ సందర్భంగా నర్సింగబిల్లి ప్రాథమిక పాఠశాల హెచ్ఎం బి.సురేష్ కుమార్ వివిధ పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. కార్యక్రమంలో విశ్రాంత గ్రంథాలయాధికారి జి.మురళీకృష్ణ, జూనియర్ వెటర్నరీ అధికారి సీహెచ్ కరుణశ్రీ, అచ్చర్ల సచివాలయ కార్యదర్శి మహేష్, ఉపాధ్యాయులు కె.మహలక్ష్మినాయుడు, గ్రంథాలయాధికారి కె.జగన్నాథం, పాఠకులు పాల్గొన్నారు.

జనసేనకు జై కొట్టిన రాంబిల్లి ఓటర్లు

▸▸ మండలంలో 8,689 ఓట్లు మెజారిటీ

రాంబిల్లి, జూన్ 7 : సార్వత్రిక ఎన్నికల్లో రాంబిల్లి మండల ఓటర్లు జనసేనకు జై కొట్టారు. మండలంలోని 51 పోలింగ్ బూతుల పరిధిలో 42,134 మంది ఓటర్లు ఉండగా 36,506 మంది ఓటు హక్కును వినియోగించుకున్నారు. వీరిలో పురుషులు 17,376 కాగా మహిళలు 18,079 మంది ఉన్నారు. మండలంలో 86.64 శాతం పోలింగ్ నమోదు అయ్యింది. జనసేన పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి సుందరపు విజయకుమార్‌కు 8,689 ఓట్లు మెజారిటీ మండలంలో వచ్చింది. కాగా, మండలంలోని పోలింగ్ బూతులు వారీగా జనసేన, వైసీపీకి వచ్చిన ఓట్లు మెజారిటీ వివరాలిలా ఉన్నాయి. మండలంలోని మూలజంప 68 పీఎస్‌లో జనసేనకు 540, వైసీపీకి 388 ఓట్లు, గోకివాడ 69,70 పీఎస్‌ల్లో జనసేనకు 1,237, వైసీపీకి 557, కొత్తూరు 71,72 పీఎస్‌ల్లో జనసేనకు 938, వైసీపీకి 256 ఓట్లు, నారాయణపురం-మామిడివాడ 73,74 పీఎస్‌ల్లో జనసేనకు 810, వైసీపీకి 398, దిమిలి 75,76,77,78 పీఎస్‌ల్లో జనసేనకు 1,704, వైసీపీకి 790, కట్టుబోలు 79 పీఎస్‌లో జనసేనకు 418, వైసీపీకి 261, మురకాడ 80 పీఎస్‌లో జనసేనకు 280, వైసీపీకి 402, మర్రిపాలెం 81 పీఎస్‌లో జనసేనకు 228, వైసీపీకి 270, ఎన్ఏఓబీ కాలనీలో 82,83 పీఎస్‌ల్లో జనసేనకు 651, వైసీపీకి 323, వైలోవ 84 పీఎస్‌లో జనసేనకు 440, వైసీపీకి 321, కుమ్మరాపల్లి 85 పీఎస్‌లో జనసేనకు 291, వైసీపీకి 231, రజాల 86 పీఎస్‌లో జనసేనకు 245, వైసీపీకి 179. కేజీపాలెం 87 పీఎస్‌లో జనసేనకు 412, వైసీపీకి 184, చినకలవలాపల్లి, 88 పీఎస్‌లో జనసేనకు 276, వైసీపీకి 290, కొత్తపేట 89 పీఎస్‌లో జనసేనకు 553, వైసీపీకి 296, కొత్తపట్నం 90,91 పీఎస్‌ల్లో జనసేనకు 651, వైసీపీకి 323, వాడనర్సాపురం 92,93,94 పిఎస్‌ల్లో జనసేనకు 1023, వైసీపీకి 1,009, గోవిందపాలెం 95 పీఎస్‌లో జనసేనకు 571, వైసీపీకి 414, రాంబిల్లి 96.97,98 పీఎస్‌ల్లో జనసేనకు 1024, వైసీపీకి 858 ఓట్లు వచ్చాయి.

వాడపాలెం 99 పీఎస్‌లో జనసేనకు 399, వైసీపీకి 243, కలవలాపల్లి 100,101 పీఎస్‌ల్లో జనసేనకు 968, వైసీపీకి 454, కొండవారపాలెం 102 పీఎస్‌లో జనసేనకు 354, వైసీపీకి 171, గజడిరెడ్డిపాలెం 103 పీఎస్‌లో జనసేనకు 488, వైసీపీకి 533, లోవపాలెం 104 పీఎస్‌లో జనసేనకు 549, వైసీపీకి 343, లాలం కోడూరు 105,106 పీఎస్‌ల్లో జనసేనకు 1,079, వైసీపీకి 452, పూడి 107 పీఎస్‌లో జనసేనకు 98, వైసీపీకి 46, వీఆర్ అగ్రహారం 108 పీఎస్‌లో జనసేనకు 418, వైసీపీకి 274, వెల్చూరు 109 పీఎస్‌లో జనసేనకు 234, వైసీపీకి 149, గొరపూడి 110 పీఎస్‌లో జనసేనకు 587, వైసీపీకి 358, కృష్ణంపాలెం 111 పీఎస్‌లో జనసేనకు 489, వైసీపీకి 367, రాజుకోడూరు 112 పీఎస్‌లో జనసేనకు 539, వైసీపీకి 391, ఆర్‌నర్సాపురం 113 పీఎస్‌లో జనసేనకు 215, వైసీపీకి 89, అప్పారాయుడుపాలెం 114 పీఎస్‌లో జనసేనకు 584, వైసీపీకి 203, పంచదార్ల 115 పీఎస్‌లో జనసేనకు 450, వైసీపీకి 356, భోగాపురం 116 పీఎస్‌లో జనసేనకు 510, వైసీపీకి 229, హరిపురం 117 పీఎస్‌లో జనసేనకు 426, వైసీపీకి 328, వెంకటాపురం 118 పీఎస్‌లో జనసేనకు 523, వైసీపీకి 454 ఓట్లు లభించాయి.

నక్కపల్లిలో అనితకు 13,267 ఆధిక్యం


నక్కపల్లి, జూన్ 7: మండలంలో టీడీపీ అభ్యర్థి వంగలపూడి అనితకు 13,267 ఓట్ల మెజారిటీ వచ్చింది. ఓట్ల లెక్కింపులో అన్ని రౌండ్లలోనూ టీడీపీ తిరుగులేని ఆధిక్యతను కనబర్చింది. మండలంలో మొత్తం 75 పోలింగ్ కేంద్రాలున్నాయి. మండలంలో అనితకు 32,535 ఓట్లు లభించగా, వైసీపీ అభ్యర్థి కంబాల జోగులకు 19,268 ఓట్లు లభించాయి. పోలింగ్ కేంద్రాల వారీగా పోలైన ఓట్లు ఇలా ఉన్నాయి. 143వ పోలింగ్ కేంద్రంలో టీడీపీకి 331, వైసీపీకి 258 ఓట్లు, 144 పీఎస్‌లో టీడీపీకి 318, వైసీపీకి 339 ఓట్లు, 145లో టీడీపీకి 380, వైసీపీకి 209, 146 పీఎస్‌లో టీడీపీకి 729, వైసీపీకి 213 ఓట్లు, 147 పీఎస్‌లో టీడీపీకి 562, వైసీపీకి 332, 148పీఎస్‌లో టీడీపీకి 363, వైసీపీకి 160 ఓట్లు, 149 పీఎస్‌లో టీడీపీకి 484, వైసీపీకి 311 ఓట్లు, 150లో టీడీపీకి 327, వైసీపీకి 344 ఓట్లు, 151లో టీడీపీకి 663 ఓట్లు, వైసీపీకి 332 ఓట్లు పోలయ్యాయి. 152 పీఎస్ పరిధిలో టీడీపీకి 573, వైసీపీకి 425 ఓట్లు, 153 పీఎస్‌లో టీడీపీకి 374 ఓట్లు, వైసీపీకి 181, 154లో టీడీపీకి 394,వైసీపీకి 538 ఓట్లు, 155 పీఎస్‌లో టీడీపీకి 312 ,వైసీపీకి 167 ఓట్లు, 156లో టీడీపీకి 309, వైసీపీకి 219 ఓట్లు, 157లో టీడీపీకి 377, వైసీపీకి 338 ఓట్లు, 158 పీఎస్‌లో టీడీపీకి 386, వైసీపీకి 204 ఓట్లు, 159లో టీడీపీకి 331, వైసీపీకి 265ఓట్లు, 160 పీఎస్‌లో టీడీపీకి 480, వైసీపీకి 278 ఓట్లు, 161లో టీడీపీకి 599, వైసీపీకి 247 ఓట్లు, 162 పీఎస్‌లో టీడీపీకి 150, వైసీపీకి 366, 163లో టీడీపీకి 308, వైసీపీకి 248 ఓట్లు, 164 పీఎస్‌లో టీడీపీకి 505, వైసీపీకి 262 ఓట్లు, 165 పీఎస్‌లో టీడీపీకి 216, వైసీపీకి 177 ఓట్లు,166 పీఎస్‌లో టీడీపీకి 440, వైసీపీకి 364 ఓట్లు, 167లో టీడీపీకి 541, వైసీపీకి 333 ఓట్లు, 168లో టీడీపీకి 332, వైసీపీకి 150 ఓట్లు, 169లో టీడీపీకి 441, వైసీపీకి 350 ఓట్లు, 170లో టీడీపీకి 639, వైసీపీకి 211 ఓట్లు, 171 పీఎస్‌లో టీడీపీకి 567, వైసీపీకి 175 ఓట్లు, 172లో టీడీపీకి 332, వైసీపీకి 230ఓట్లు, 173లో టీడీపీకి 408, వైసీపీకి 203 ఓట్లు, 174లో టీడీపీకి 254, వైసీపీకి 193 ఓట్లు, 175లో టీడీపీకి 414, వైసీపీకి 191 ఓట్లు, 176 పీఎస్‌లో టీడీపీకి 288, వైసీపీకి 148 ఓట్లు, 177 పీఎస్‌లో టీడీపీకి 289, వైసీపీకి 202 ఓట్లు, 178 పీఎస్‌లో టీడీపీకి 508, వైసీపీకి 171 ఓట్లు,179 పీఎస్‌లో టీడీపీకి 523, వైసీపీకి 247ఓట్లు, 180 పీఎస్‌లో టీడీపీకి 420, వైసీపీకి 219 ఓట్లు, 181లో టీడీపీకి 330, వైసీపీకి 133 ఓట్లు, 182 పీఎస్‌లో టీడీపీకి 426, వైసీపీకి 327 ఓట్లు, 183 పీఎస్‌లో టీడీపీకి 394, వైసీపీకి 305 ఓట్లు పోలయ్యాయి.

184 పీఎస్‌లో టీడీపీకి 441, వైసీపీకి 278 ఓట్లు, 185లో టీడీపీకి 346, వైసీపీకి 157 ఓట్లు, 186లో టీడీపీకి 658, వైసీపీకి 242 ఓట్లు, 187లో టీడీపీకి 633, వైసీపీకి 237 ఓట్లు, 188లో టీడీపీకి 581, వైసీపీకి 195, 189లో టీడీపీకి 619, వైసీపీకి 212 ఓట్లు, 190లో టీడీపీకి 630, వైసీపీకి 341 ఓట్లు, 191 పీఎస్‌లో టీడీపీకి 580, వైసీపీకి 300, 192 పీఎస్‌లో టీడీపీకి 427, వైసీపీకి 399 ఓట్లు, 193 పీఎస్‌లో టీడీపీకి 443, వైసీపీకి 368 ఓట్లు, 194 పీఎస్‌లో టీడీపీకి 431, వైసీపీకి 241 ఓట్లు, 195 పీఎస్‌లో టీడీపీకి 363, వైసీపీకి 263 ఓట్లు, 196 పీఎస్‌లో టీడీపీకి 341, వైసీపీకి 314 ఓట్లు, 197 పీఎస్‌లో టీడీపీకి 630, వైసీపీకి 279 ఓట్లు, 198 పీఎస్‌లో టీడీపీకి 659, వైసీపీకి 179 ఓట్లు, 199లో టీడీపీకి 570, వైసీపీకి 173 ఓట్లు, 200 పీఎస్‌లో టీడీపీకి 356, వైసీపీకి 225 ఓట్లు, 201 పీఎస్‌లో టీడీపీకి 386, వైసీపీకి 207 ఓట్లు, 202 పీఎస్‌లో టీడీపీకి 403, వైసీపీకి 171ఓట్లు, 203లో టీడీపీకి 669, వైసీపీకి 279 ఓట్లు, 204 పీఎస్‌లో టీడీపీకి 436, వైసీపీకి 329 ఓట్లు, 205 పీఎస్‌లో టీడీపీకి 337, వైసీపీకి 179ఓట్లు, 206 పీఎస్‌లో టీడీపీకి 585ఓట్లు, వైసీపీకి 351ఓట్లు, 207పీఎస్‌లో టీడీపీకి 268, వైసీపీకి 190 ఓట్లు, 208 పీఎస్‌లో టీడీపీకి 418, వైసీపీకి 234ఓట్లు, 209 పీఎస్‌లో టీడీపీకి 646, వైసీపీకి 344ఓట్లు, 210 పీఎస్‌లో టీడీపీకి 241, వైసీపీకి 107ఓట్లు, 211 పీఎస్‌లో టీడీపీకి 562, వైసీపీకి 243 ఓట్లు, 212లో టీడీపీకి 318, వైసీపీకి 125ఓట్లు, 213లో టీడీపీకి 415, వైసీపీకి 339 ఓట్లు, 214లో టీడీపీకి 536, వైసీపీకి 208 ఓట్లు, 215లో టీడీపీకి 201, వైసీపీకి 267ఓట్లు, 216లో టీడీపీకి 124, వైసీపీకి 178ఓట్లు, 217 పీఎస్‌లో టీడీపీకి 445, వైసీపీకి 549 ఓట్లు పోలయ్యాయి.

రేవుపోలవరంలో తాగునీటి కష్టాలు

▸▸ నాలుగు రోజులుగా కొళాయి నీరు బంద్

ఎస్.రాయవరం, జూన్ 7: మండలంలోని రేవుపోలవరంలో ప్రజలు తాగునీటికి కష్టాలు పడుతున్నారు. గ్రామంలో నాలుగు రోజుల నుంచి కొళాయిల నుంచి తాగునీటి సరఫరా నిలిచిపోయింది. దీంతో మోటారు ఉన్న ఇంటి యజమానిని అడిగి తాగునీటిని మహిళలు పట్టుకుంటున్నారు. విద్యుత్ సమస్య కారణంగా కొళాయిలు పనిచేయడం లేదని అధికారులు చెబుతున్నారు. నాలుగు రోజులైనా సమస్య పరిష్కారం కాకపోవడం పట్ల గ్రామస్థులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వెంటనే కొళాయిల ద్వారా తాగునీటిని సరఫరా చేయాలని గ్రామ మహిళలు కోరుతున్నారు. ఈ సమస్యపై ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ శ్రీనివాస్‌ను వివరణ కోరగా.. విద్యుత్ సమస్య కారణంగా తాగునీటి సరఫరా నిలిచిపోయిందని, విద్యుత్ అధికారులతో మాట్లాడి పరిష్కరిస్తామన్నారు.



మోటారు నీరు పట్టుకుంటున్న స్థానిక మహిళలు

ఎన్డీఏ నేతగా మోదీ ఎంపికపై బీజేపీ సంబరాలు



బీజేపీ జెండాను ఆవిష్కరిస్తున్న పార్టీ నాయకులు

కొత్తూరు, జూన్ 7: ఎన్డీఏ కూటమి నేతగా నరేంద్రమోదీ మూడోసారి ఎన్నుకోవడం పట్ల బీజేపీ నేతలు శుక్రవారం సంబరాలు జరుపుకున్నారు. అనకాపల్లి బీజేపీ కార్యాలయం నుంచి ర్యాలీగా రామచంద్ర సినిమా థియేటర్ వద్దకు వెళ్లి బాణసంచా కాల్చి పార్టీ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ నేతలు కర్రి రామకృష్ణ, వుడా రమేష్, పొలమరశెట్టి నాగేశ్వరరావు, నర్సింగ్‌యాదవ్, మారిశెట్టి భాస్కరరావు, కప్పిరి తాతారావు, కొండలరావు, గణేష్ పాల్గొన్నారు.

చోడమాంబికను దర్శించుకున్న విజయకుమార్



చోడమాంబికను దర్శించుకుంటున్న విజయకుమార్

అచ్యుతాపురం, జూన్ 7: ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ శుక్రవారం చోడమాంబిక అమ్మవారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం అచ్యుతాపురంలో గల పార్టీ కార్యాలయానికి చేరుకున్నారు. శుక్రవారం కూడా విజయకుమార్‌కు నియోజకవర్గం పరిధిలోని టీడీపీ, జనసేన, బీజేపీ శ్రేణులు పుష్పగుచ్ఛాలతో అభినందనలు తెలిపారు.

మొక్కలు ఎండకుండా పరికరాన్ని కనిపెట్టిన డైట్ విద్యార్థినులు



పరికరంతో విద్యార్థినులు

అనకాపల్లి టౌన్, జూన్ 7: వేసవిలో మొక్కలు ఎండిపోకుండా ఆటోమేటిక్‌గా నీటినందించే పరికరాన్ని డైట్ కళాశాల విద్యార్థినులు తయారుచేసి పలువురు మన్ననలను పొందారు. ఈ పరికరంతో నీరు అవసరమైనప్పుడు ఆటోమేటిక్‌గా మొక్కలకు అందిస్తుందని ప్రాజెక్టు ఇంజినీర్ బి. శేషగిరిరావు తెలిపారు. ఈ పరికరం తయారు చేయడానికి రూ.500 ఖర్చు చేశామన్నారు. ఈ ప్రాజెక్టుకు గైడుగా అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్. సునీల్ వ్యవహరించారు. ఈ ప్రాజెక్టును ఈసీఈ బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థినులు ఉండా జయశ్రీ, ఎలిశెట్టి అంజని, రొంగలి జ్ఞానేశ్వరి, జెర్రిపోతుల ధనకుమారి, సరిసా శ్యామ్‌శ్రీ తయారు చేశారు. ఈ సందర్భంగా కళాశాల చైర్మన్ దాడి రత్నాకర్ మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులు తయారుచేసిన ప్రాజెక్టు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్. వైకుంఠరావు, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ దుర్గా శ్యామ్‌ప్రసాద్, వివిధ విభాగాధిపతులు విద్యార్థినులను అభినందించారు.

'ఉపాధి కూలీలకు వేతనం రూ.600 ఇవ్వాలి'

పరవాడ, జూన్ 7 : ఉపాధి హామీ కూలీలకు రోజుకు కనీస వేతనం రూ. 600లు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు గనిశెట్టి సత్యనారాయణ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన భరిణికం చెరువు వద్ద పనిచేస్తున్న ఉపాధి కూలీలతో సమావేశమై మాట్లాడారు. ప్రతి కూలీ కుటుంబానికి ప్రభుత్వం 200 రోజులు పనిదినాలు కల్పించాలన్నారు. ఈ సమావేశంలో ఉపాధి కూలీలు లక్ష్మి, దేముడమ్మ తదితరులు పాల్గొన్నారు.

నేడు పంచకర్ల కృతజ్ఞత సమావేశం

పరవాడ, జూన్ 7 : పెందుర్తి జనసేన ఎమ్మెల్యేగా ఎన్నికైన పంచకర్ల రమేష్‌బాబు శనివారం వెన్నెలపాలెం కల్యాణ మండపంలో కృతజ్ఞత సమావేశాన్ని నిర్వహించనున్నారు. ఉదయం తొమ్మిదిన్నర గంటలకు నిర్వహించనున్న ఈ సమావేశానికి జనసేన, టీడీపీ, బీజేపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు హాజరుకావాలని రావాడ సర్పంచ్ సన్యాసినాయుడు కోరారు.

ఉపాధి హామీ పనులు కల్పించాలని ఆందోళన

అచ్యుతాపురం, జూన్ 7: ఉపాధి హామీ పనులు కల్పించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు రొంగలి రాము డిమాండ్ చేశారు. శుక్రవారం పెదపాడు పంచాయతీ కార్యాలయం ఎదుట ఉపాధి కూలీలతో ధర్నా నిర్వాహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ పంచాయతీ పరిధిలో వారం నుంచి ఉపాధి హామీ పనులు నిలిపి వేశారన్నారు. మండు వేసవిలో పనులు చేయించి, వర్షాలు పడుతున్న సమయంలో ఆపి వేయడం మంచిది కాదన్నారు. ఈ కార్యక్రమంలో సముద్రాలు, లక్ష్మి, అప్పలనర్సమ్మ, ఈశ్వరమ్మ పాల్గొన్నారు.

కార్యకర్తలకు అండగా టీడీపీ : బుద్ద



బుద్ద నాగజగదీశ్వరరావును సత్కరిస్తున్న దృశ్యం

తుమ్మపాల, జూన్ 7 : కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్సీ బుద్ద నాగజగదీశ్వరరావు అన్నారు. శుక్రవారం జిల్లా పార్టీ కార్యాలయంలో జగదీశ్వరరావును కశింకోట టీడీపీ నాయకులు సత్కరించారు. ఈ సందర్భంగా జగదీశ్వరరావు మాట్లాడుతూ ఈ ఎన్నికల్లో కార్యకర్తలంతా సమిష్టిగా కృషి చేయడంతోనే విజయం లభించిందన్నారు. కార్యక్రమంలో గొంతిన శ్రీనివాసరావు, ఉగ్గిన రమణమూర్తి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఆటపాటల ద్వారా చిన్నారులకు అవగాహన : డీఈవో

కశింకోట, జూన్ 7 : కొత్త విధానాలు, ఆట పాటల ద్వారా చిన్నారులకు పూర్తి అవగాహన కల్పించేందుకు జ్ఞాన ప్రకాష్ ద్వారా ఉపాధ్యాయులకు రెండు రోజుల శిక్షణ తరగతులు ఏర్పాటు చేశామని జిల్లా విద్యాశాఖాధికారిణి కె. వెంకటలక్ష్మమ్మ అన్నారు. గురు, శుక్రవారాల్లో జరిగిన ఈ శిక్షణ తరగతులను ఆమె సందర్శించి మాట్లాడారు. 65 రోజుల సర్టిఫికెట్ కోర్సులో భాగంగా 1,2 తరగతుల చిన్నారులకు నూతన పోకడలపై అవగాహన కల్పించాలన్నారు. భాష, రాయడం వంటి వాటిపై ఉపాధ్యాయులు ప్రత్యేక దృష్టి సారించాలన్నారు.

గుమ్మడి అమ్మలును దర్శించుకున్న 'సుందరపు'

రాంబిల్లి, జూన్ 7 : తమ కుటుంబ ఆరాధ్య దేవత గుమ్మడి అమ్మలు పేరంటాలును ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయకుమార్ శుక్రవారం దర్శించారు. ఈ సందర్భంగా అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. విజయకుమార్ ఎన్నికయినట్టు ఇచ్చిన డిక్లరేషన్ పత్రాన్ని అమ్మవారి పాదాల ముందు ఉంచి ఆలయ పురోహితులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో జనసేన నాయకురాలు మోటూరి త్రివేణి, నియోజకవర్గ నాయకులు సుందరపు లోవరాజు పాల్గొన్నారు.

అప్రకటిత విద్యుత్ కోతలపై ఆగ్రహం

▸ వాడీవేడిగా రావికమతం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం

▸ సమస్యలపై వివిధ శాఖల అధికారులను నిలదీసిన సభ్యులు



సమావేశంలో సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతున్న ఎంపీపీ పైల రాజు

రావికమతం, జూన్ 7 : విద్యుత్ సిబ్బంది పనితీరుపై పలువురు సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఇక్కడి వెలుగు కార్యాలయంలో ఎంపీపీ పైల రాజు అధ్యక్షతన రావికమతం మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఏర్పాటైంది. తొలుత శాఖల వారీగా అధికారులు పనితీరును వివరించారు. విద్యుత్ శాఖ ఏఈ నందన్ సభలో మాట్లాడుతుండగా, గొంప ఎంపీటీసీ సభ్యుడు గంజి సూర్యనారాయణ లేచి మాట్లాడారు. విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయం ఏర్పడుతోందన్నారు. రాత్రి వేళల్లో విద్యుత్ కోత వలన ఉక్కపోత, దోమల బెడదతో కంటిమీద కునుకు ఉండడం లేదన్నారు. ఈ సమస్యను ఫోన్ చేసి వివరించినా విద్యుత్ శాఖ సిబ్బంది పట్టించుకోవడం లేదని మండిపడ్డారు. అనంతరం కవ్వగుంట సర్పంచ్ సూర్యకుమారి, కొత్తకోట ఎంపీటీసీ దేవా, పి.పొన్నవోలు సర్పంచ్ విరోతి రాజారావు తదితరులు ఇందుకు గొంతు కలిపారు. విద్యుత్ సమస్య పరిష్కారంలో సదరు సిబ్బంది, అధికారులు తీరు ఒకేలా ఉందన్నారు. కొత్తకోటలో పరిశ్రమలు అధికంగా ఉన్నందున పగలు, రాత్రి విద్యుత్ వినియోగం అధికమై లోవోల్టేజీ సమస్య వేధిస్తోందన్నారు. ఈ అంశాన్ని అధికారుల దృష్టికి తీసుకు వెళ్లినా స్పందన కానరావడ లేదని వాపోయారు. ఇదిలా వుంటే, ఈ ఏడాది ఖరీఫ్ సాగుకు అనుకూల వాతావరణం ఉన్నందున సకాలంలో వ్యవసాయ శాఖ రైతు భరోసా కేంద్రాల ద్వారా రైతులకు నాణ్యమైన విత్తనాలు, ఎరువులను సరఫరా చేయాలని డీసీఎంఎస్ డైరెక్టర్ సత్యదేవా కోరారు. కొత్తకోటలో శిథిలావస్థకు చేరుకున్న మండల పరిషత్ షాపింగ్ కాంప్లెక్స్‌ను తొలగించి, కొత్తషాపులు నిర్మించాలని ఎంపీటీసీ పూడి దేవా కోరారు. అలాగే ఆక్రమణలకు గురవుతున్న మండల పరిషత్ స్థలాన్ని పరిరక్షించాలని విన్నవించారు. మత్స్యవానిపాలెం ప్రాథమిక పాఠశాలను దొండపూడి పాఠశాలలో విలీనం చేయడం వలన చిన్న పిల్లలు నిత్యం రద్దీగా ఉన్న బీఎన్ రోడ్డు దాటి పాఠశాలకు వెళ్లలేక చాలా ఇబ్బందులు పడుతున్నారని ఆ గ్రామ సర్పంచ్ గణేష్ తెలిపారు. ఈ కారణంగా పలువురు తల్లిదండ్రులు భయపడి పిల్లలను పాఠశాలకు పంపడం లేదన్నారు. మత్స్యవానిపాలెంలో పాఠశాలను పునఃప్రారంభించాలని కోరారు. ఇదిలావుంటే, ఇటీవల సార్వత్రిక ఎన్నికలు జరగడం, కౌంటింగ్ పూర్తయిన నేపథ్యంలో ఎటువంటి గొడవలు జరగకుండా ఉండేందుకు ముందస్తు చర్యల్లో భాగంగా కొత్తకోట సీఐ సమావేశ మందిరం ప్రాంగణంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో భానోజీరావు, తహసీల్దార్ రమణారావు, వివిధ శాఖల అధికారులు, ఆయా పంచాయతీల సర్పంచ్‌లు, ఎంపీటీసీ సభ్యులు పాల్గొన్నారు.

పెద్ద సంఖ్యలో మోదకొండమ్మ మాలధారణ



మోదకొండమ్మ అమ్మవారి మాల ధరించిన భక్తులు

మాడుగుల, జూన్ 7 : ఉత్తరాంధ్ర జిల్లాల్లో పేరెన్నికగన్న మాడుగుల మోదకొండమ్మ జాతరకు ముమ్మరంగా ఏర్పాట్లు జరుతున్నాయి. ఈ వేడుక సందర్భంగా పెద్ద సంఖ్యలో భక్తులు అమ్మవారి మాలను ధరిస్తున్నారు. శుక్రవారం బయలుపూడి, బోయపాడు, జైతవరం, వీరవిల్లి, జాలంపల్లి, అర్జాపురం, విశాఖ వంటి పలు ప్రాంతాల నుంచి అధిక సంఖ్యలో భక్తులు ఆలయానికి విచ్చేశారు. తొలుత అర్చకులు పుల్లేటికుర్తి శ్రీనివాస్ అమ్మవారికి పూజలు నిర్వహించిన అనంతరం భక్తులతో మాలధారణ చేయించారు.

ఖాయిలా దిశగా తాండవ షుగర్స్ !

... 5వ పేజీ తరువాయి

సందర్భంగా హామీ ఇచ్చిన వైసీపీ అధినేత జగన్ అధికారంలోకి వచ్చిన తరువాత అధ్యయనానికి క్యాబినెట్ సబ్ కమిటీవేసి చేతులు దులుపుకున్నారు. దీంతో ఫ్యాక్టరీ నిర్వహణకు కూడా నిధుల్లేక 2021-22 నుంచి క్రషింగ్ నిలిచిపోయింది. అప్పటి నుంచి ఫుల్ టైమ్, సీజనల్ ఎన్ఎంఆర్‌లుగా పనిచేస్తున్న సుమారు 300 మంది కార్మికులు ఉపాధి కోల్పోయారు.

ఫ్యాక్టరీ నుంచి రావాల్సిన జీతాల బకాయిలు కూడా అందకపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో అవస్థలు పడుతున్నారు. కుటుంబ పోషణకు భవన నిర్మాణ కార్మికులుగా, షాపులు, హోటళ్లలో పనివారిగా మారారు.

నిరుపయోగంగా ఆటోమేషన్ ఎక్విప్‌మెంట్

ఇదిలా ఉండగా తాండవ షుగర్స్‌లో ఆధునిక యంత్రాలు లేక పంచదార ఉత్పత్తి ఖర్చు పెరిగింది. ఉత్పత్తిలో వృధాను తగ్గించేందుకు 2015లో కేంద్ర ప్రభుత్వం చేపట్టిన మేక్ ఇన్ ఇండియా, మేడ్ ఇన్ ఇండియాలో భాగంగా ఆటోమేషన్ ఎక్విప్‌మెంట్‌ను రూ.6.31 కోట్లతో ఏర్పాటుచేసింది. ఆ తరువాత ఫ్యాక్టరీ ఆర్థిక పరిస్థితి పడిపోయి నిర్వహణ భారం కావడం, ఏటా చెరకు క్రషింగ్ తగ్గుతూ వచ్చింది. ఫలితంగా ఫ్యాక్టరీలో ఏర్పాటుచేసిన ఆటోమేషన్ ఎక్విప్‌మెంట్ నిరుపయోగంగా మారింది.

ఆధునీకరణతోనే అభివృద్ధి

తాండవ చక్కెర కర్మాగారం ఆర్థికంగా గట్టెక్కాలంటే ఆధునికీకరణ ఒక్కటే మార్గమని యాజమాన్యం గుర్తించింది. కేవలం పంచదార ఉత్పత్తి మాత్రమే జరగడంతో నష్టాలు ఎదురవుతున్నాయని, ఉప ఉత్పత్తులైన కో-జనరేషన్ ప్లాంట్, బాట్లింగ్, డిస్టలరీ ఏర్పాటుకు సాయం కోరుతూ సుమారు రూ.7 కోట్ల అంచనాతో ప్రతిపాదనలు ప్రభుత్వానికి నివేదించింది. అయినా వైసీపీ ప్రభుత్వం నిధులు విడుదల చేయలేదు. గత మూడు సీజన్లలో ఫ్యాక్టరీ పనిచేయక యంత్రాలు తుప్పపట్టి పాడైన ప్రస్తుత తరుణంలో ఫ్యాక్టరీని తిరిగి రన్నింగ్‌లో పెట్టాలంటే కొత్త యంత్రాలు సమకూర్చాలని కార్మికులు చెబుతున్నారు. లేదంటే ఖాయిలా దశకు చేరుకుని శాశ్వతంగా మూతపడే ప్రమాదముందంటున్నారు.

విస్సన్నపేటపై విచారణ?

... 5వ పేజీ తరువాయి

సుమారు 300 ఎకరాలు ప్రభుత్వ బంజరు, డీపట్టా భూములు, కొండలు, వాగులు, గోర్జులు, పంట కాలువలు ఉన్నాయి. రెవెన్యూ రికార్డుల ప్రకారం 195/2 సర్వే నంబరులో 49.66 ఎకరాలు రంగబోలు గెడ్డగా నమోదైంది. ఇక్కడి ప్రభుత్వ భూముల్లో వందల ఎకరాలను గతంలో ప్రభుత్వాలు కొంతమంది ఎస్సీ, ఎస్టీలకు సాగు కోసం పట్టాలు అందజేశాయి. 2019లో వైసీపీ అధికారంలోకి వచ్చాక ఈ ఖాళీ భూములపై వైసీపీ నేతల కన్ను పడింది. అనుకున్నదే తడవుగా రంగంలోకి దిగి భారీ రియల్ ఎస్టేట్ వెంచర్ వేసేందుకు సిద్ధమయ్యారు. జిల్లాకు చెందిన మంత్రి అనుచరుడు, వైసీపీ జిల్లా ముఖ్య నేత ఆధ్వర్యంలో వింటేజ్ రిసార్ట్స్ పేరుతో రియల్టర్లను రంగంలోకి దించి పనులు ప్రారంభించారు. వాస్తవానికి ఒక రియల్ ఎస్టేట్ సంస్థ వెంచర్ వేయాలంటే ముందుగా గ్రామ పంచాయతీ, రెవెన్యూ అధికారుల అనుమతితో పాటు తప్పనిసరిగా వీఎంఆర్‌డీఏ అప్రూవల్ తీసుకొని పనులు ప్రారంభించాలి. కానీ మంత్రి అండతో రియల్ వ్యాపారి అనుమతులు లేకుండానే పనులు చేపట్టారు. ప్రభుత్వ కొండ వాగులు, గోర్జులు, ఇతర డీపట్టా భూములను కబ్జా చేశారు. దీనికి టీడీపీ, జనసేన నాయకులు అడ్డు చెప్పడంతో గ్రామంలోని వైసీపీ కార్యకర్తలను తెరపైకి తెచ్చి, ఏళ్ల కిందటే తమకు ప్రభుత్వం పట్టాలు ఇచ్చిందని చెప్పించారు. ఈ వ్యవహారం వెనుక వైసీపీ పెద్దలు ఉండడంతో రెవెన్యూ అధికారులు అడ్డు చెప్పలేదు. దీంతో ప్రభుత్వ, డీపట్టా భూములు, కొండలు, గోర్జులు, పంట కాలువలను కలిపేసుకున్నారు. ఎక్స్‌కవేటర్లు, ప్రొక్లైనర్లతో పచ్చని కొండలను పిండి చేసిన వైసీపీ నేతలు గ్రావెల్‌ను కూడా యథేచ్ఛగా విక్రయించి సొమ్ము చేసుకున్నారు. దీనిపై ఎవరెన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకోకుండా రోడ్లు వేసేశారు.

స్పందించని యంత్రాంగం

విస్సన్నపేటలో ప్రభుత్వ భూములు ఆక్రమణకు గురయ్యాయనే విషయాన్ని 'ఆంధ్రజ్యోతి' వెలుగులోకి తెచ్చింది. దీనిపై టీడీపీ, జనసేన నాయకులు నాడు ఉమ్మడి విశాఖపట్నం జిల్లా కలెక్టర్‌కు, ఆ తరువాత కొత్తగా ఏర్పడిన అనకాపల్లి జిల్లా కలెక్టర్‌కు అనేకసార్లు ఫిర్యాదులు చేశారు. అయినా వారు కనీసం పట్టించుకోలేదు. చివరకు లోకాయుక్త సుమోటోగా స్వీకరించి విచారణకు ఆదేశించడంతో మొక్కుబడిగా విచారణ జరిపిన రెవెన్యూ అధికారులు కేవలం 5.39 ఎకరాలకు ప్రభుత్వ భూమిగా బోర్డు ఏర్పాటుచేసి చేతులు దులుపుకున్నారు. ఈ భూముల విషయంలో విచారణ నివేదికను రెవెన్యూ అధికారులు గోప్యంగా ఉంచి, వైసీపీ నేతలకు సహకరించారనే విమర్శలు వెల్లువెత్తాయి.

ప్రజలకు అండగా ఉంటాం

▸ ఎమ్మెల్యేలు కేఎస్ఎన్ఎస్ రాజు, బండారు సత్యనారాయణ మూర్తి వెల్లడి

▸ చోడవరం, దేవరాపల్లి మండలం కాశీపురం, కె.కోటపాడులో కార్యకర్తలతో వేర్వేరుగా సమావేశాలు



ఎమ్మెల్యే కేఎస్ఎన్ఎస్ రాజుకు కేక్ తినిపిస్తున్న మల్లునాయుడు

చోడవరం, జూన్ 7 : తుది శ్వాస వరకూ ప్రజా సేవలోనే ఉంటానని చోడవరం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా బరిలో నిలిచి విజయం సాధించిన కేఎస్ఎన్ఎస్ రాజు అన్నారు. పట్టణంలోని వెలమవీధిలో గల గోవాడ షుగర్స్ మాజీ ఛైర్మన్, తెలుగురైతు రాష్ట్ర ఉపాధ్యక్షుడు గూనూరు మల్లునాయుడు నివాసం వద్ద శుక్రవారం కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడారు. రెండున్నర దశాబ్దాలుగా రాజకీయాల్లో కొనసాగిన తనకు 2019 ఎన్నికల్లో ఓటమి పూర్తిగా కళ్లు తెరిపించిందని, ఆప్తులెవరో.. అవకాశవాదులెవరో తెలిసేలా చేసిందన్నారు. నియోజకవర్గ ప్రజలకు తాను అందుబాటులో ఉంటానని, ఎవరికి ఏ సమస్య వచ్చినా నేరుగా కలిసి చెప్పవచ్చునన్నారు. ప్రజలతో ఎలా ఉండాలో, కార్యకర్తల సమస్యల పట్ల ఎలా స్పందించాలో మాజీ ఎమ్మెల్యేలు బలిరెడ్డి సత్యారావు, మిలట్రీనాయుడు, రాజకీయ గురువు సకురు పెంటారావుల దగ్గర నుంచి నేర్చుకున్నానన్నారు. గూనూరు మల్లునాయుడితో తనకు ఉన్న అనుబంధం ఎవరూ విడదీయలేనిదన్నారు. ఈ సందర్భంగా ఆయన కేక్ కట్ చేసి మల్లునాయుడు, మాజీ ఎంపీపీలు పెదబాబు, వెంకటలక్ష్మి, జడ్పీటీసీ కనిశెట్టి మత్స్యరాజు తదితరులకు తినిపించారు. అంతకు ముందు కేఎస్ఎన్ఎస్ రాజును భారీ ఊరేగింపుతో వెలమ వీధికి తీసుకుని వచ్చి ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర నాయకులు గూనూరు లక్ష్మీనారాయణ, పార్టీ పట్టణ అధ్యక్షుడు దేవరపల్లి వెంకట అప్పారావు, ఇతర నాయకులు పాల్గొన్నారు.

దేవరాపల్లి/ కె.కోటపాడు, జూన్ 7 : అన్నిరంగాల్లో వెనుకబడి ఉన్న మాడుగుల నియోజకవర్గం అభివృద్ధికి చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. శుక్రవారం దేవరాపల్లి మండలం కాశీపురంలో, కె.కోటపాడులో జరిగిన పార్టీ కార్యకర్తల సమావేశాల్లో మాట్లాడారు. ఎన్నికల్లో తనకు విజయం చేకూర్చిన ప్రజలకు రుణపడి ఉంటానని, అందుబాటులో ఉండి సమస్యలు తెలుసుకుంటానని స్పష్టం చేశారు. నియోజకవర్గంలో మౌలిక సదుపాయాల కల్పనకు రోడ్డు మ్యాప్ తయారు చేస్తున్నామన్నారు. రైవాడ, తాచేరు, పెద్దేరు రిజర్వాయర్లపై గత ప్రభుత్వం నిర్లక్ష్యం చూపిందన్నారు. తాను ప్రత్యేక దృష్టి సారించనున్నట్టు చెప్పారు. కాశీపురంలో టీడీపీ మండల అధ్యక్షుడు చిటిమిరెడ్డి సూర్యనారాయణ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో పైలా ప్రసాదరావు, చెరకాన సూర్యనారాయణ, పోతల పాత్రునాయుడు, కాశీపురం సర్పంచ్ ఆదిరెడ్డి వరలక్ష్మి, మహేశ్వరీనాయుడు, బీజేపీ, జనసేన నాయకులు పాల్గొన్నారు. అనంతరం మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు నివాసం వద్ద విలేకరులతో మాట్లాడుతూ నియోజకవర్గంలో సాగునీటి ప్రాజెక్టులు అభివృద్ధి చేయడంలో ఉప ముఖ్యమంత్రి బూడి విఫలమయ్యారని బండారు విమర్శించారు. ఫలితంగా అన్నదాతలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. వాటి అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. గవిరెడ్డి రామానాయుడు, పైలా ప్రసాదరావు, పీవీజీ కుమార్‌లు పదవికి త్యాగం చేసి కష్టపడ్డారన్నారు. మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు, నాయకులు ఎన్నికల్లో పార్టీ విజయానికి విశేషంగా కృషిచేశారన్నారు. నాయకులు మొల్లికృష్ణమూర్తి, కోటిపల్లి నాయుడు, పైలా హరి తదితరులు పాల్గొన్నారు. కె.కోటపాడులో జరిగిన సమావేశంలో మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, నాయకులు పైలా ప్రసాదరావు, పీవీజీ కుమార్, పార్టీ మండల అధ్యక్షుడు రొంగలి మహేష్, జూరెడ్డి రాము, దాడి ఎరుకునాయుడు, సబ్బవరపు రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.



కె.కోటపాడులో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు, చిత్రంలో గవిరెడ్డి రామానాయుడు, పైలా ప్రసాద్, పీవీజీ కుమార్ తదితరులు

ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీసుగా పీఆర్ గెస్ట్ హౌస్

▸ వచ్చే నెలాఖరుకు తీర్చిదిద్దేలా అధికారులు చర్యలు

నర్సీపట్నం అర్బన్, జూన్ 7 : ఉమ్మడి విశాఖ జిల్లా పంచాయతీ రాజ్ పర్యవేక్షణ ఇంజనీర్ ఎస్.రవీంద్ర, డివిజన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.శ్రీనివాసరావులు శుక్రవారం ఎమ్మెల్యే అయ్యన్నపాత్రుడుని ఆయన స్వగృహంలో మర్యాదపూర్వకంగా కలిశారు. అయ్యన్న తన క్యాంపు ఆఫీసును మండల పరిషత్ కార్యాలయం ప్రాంగణంలో గల అతిథి గృహంలో నిర్వహించనున్నారని, త్వరితగతిన వినియోగంలోకి తీసుకురావాలని ఆదేశించడంతో ఈ మేరకు శుక్రవారం వీరు పరిశీలించారు. వచ్చే నెలాఖరుకు ప్రారంభోత్సవం చేసి కార్యకలాపాలు అక్కడి నుంచే నిర్వహిస్తానని అయ్యన్న తెలపడంతో వీరు అతిథి గృహానికి విచ్చేశారు. మరమ్మతులకు అవసరమైన అంచనాలను తయారు చేసి, పనులను త్వరతగతిన పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం పీఆర్ డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఆర్ఆర్‌వీ సత్యనారాయణ, కె.ఈశ్వరరావు తదితరులు ఉన్నారు.



అతిథి గృహం భవనాన్ని పరిశీలిస్తున్న పీఆర్ ఉన్నతాధికారులు

అధ్వాన దారులతో అవస్థలు



లక్ష్మీపురం రోడ్డు మధ్యలో అసంపూర్తిగా వదిలేసిన భాగం ఇదే

... 5వ పేజీ తరువాయి

వీలుగా చేపట్టిన పైపులైన్ల నిర్మాణ పనులు ఇప్పటికీ సా...గు..తూనే ఉన్నాయి. గవరపాలెంలోని నిదానందొడ్డి రిజర్వాయర్ నుంచి సంతోషిమాత ఆలయం రోడ్డు, దిబ్బవీధి, అగ్గిమర్రి చెట్టు వరకు పైపులైన్ల నిర్మాణ పనుల్లో భాగంగా మూడు నెలల క్రితం సిమెంట్ రోడ్డును తవ్వేసి పైపులైన్లు నిర్మించి తవ్విన మట్టిని పైపులైన్లపై పూడ్చేశారు. తూతూమంత్రంగా పనులు చేయడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. పలు సందర్భాల్లో వాహనాలు అదుపు తప్పి ప్రమాదాలు సంభవిస్తున్నాయి. ఇళ్ల ముందు పైపులైన్ కోసం తవ్విన గోతుల్లో బండరాళ్లు వేసి వదిలేయడంతో ప్రమాదాలకు గురవుతున్నారు. పట్టణంలోని పలుచోట్ల ఇదే మాదిరిగా రోడ్లను పట్టించుకోలేదు. ఈ విషయమై జీవీఎంసీ డీఈ వేణుగోపాలరావు వద్ద ప్రస్తావించగా ఎన్నికల కోడ్ కారణంగా కాంట్రాక్టర్‌కు పనులు అప్పగించడం సాధ్యం కాలేదన్నారు. గవరపాలెం రిజర్వాయర్ నుంచి అగ్గిమర్రి చెట్టు వరకు పైపులైన్ నిర్మాణంలో భాగంగా దెబ్బతిన్న రహదారిని కొద్దిరోజుల వ్యవధిలో మరమ్మతులు చేయిస్తామన్నారు. పైపులైన్ నిర్మాణం తర్వాత నీటిని వదిలినప్పుడు లీక్‌లు, పగుళ్లను పరిశీలించేందుకు వెంటనే సీసీ రోడ్డు వేయలేదని, ప్రస్తుతం ఎలాంటి సమస్యలు లేవని, రోడ్డు నిర్మాణానికి చర్యలు తీసుకుంటామన్నారు.

గ్రంథాలయాల్లో ముగిసిన వేసవి విజ్ఞాన శిబిరాలు



నర్సీపట్నంలో జరిగిన ముగింపోత్సవంలో జ్ఞాపిక అందుకుంటున్న ఎంఈవో

నర్సీపట్నం, జూన్ 7 : పట్టణంలోని శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం ముగిసింది. శుక్రవారం గ్రంథాలయాధికారిణి దమయంతి ఆధ్వర్యంలో జరిగిన ముగింపోత్సవానికి ఎంఈవో నాగేంద్ర ముఖ్య అతిథిగా హాజరయ్యారు. విద్యార్థులు సమయం దొరికినప్పుడల్లా గ్రంథాలయానికి వచ్చి పుస్తకాలు చదువుకోవాలన్నారు. దీని వల్ల విజ్ఞానం పెరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత గ్రంథాలయ అధికారి మురళీ కృష్ణ, ఉపాధ్యాయుడు చుక్క రాము, రిటైర్డ్ హెచ్ఎం సుబ్బారావు పాల్గొన్నారు.

కృష్ణాదేవిపేట, జూన్ 7 : గొలుగొండ గ్రంథాలయంలో విద్యార్థులకు నిర్వహించిన వేసవి శిక్షణ తరగతులు గురువారంతో ముగిశాయి. శిక్షణ శిబిరానికి హాజరైన 30మంది విద్యార్థులకు వివిధ పోటీలు నిర్వహించి, విజేతలకు శుక్రవారం బహుమతులు అందజేశారు. గొలుగొండ ఏఎస్ఐ పూర్ణచంద్రరావు, గ్రంథాలయాధికారి, సిబ్బంది పాల్గొన్నారు.

బుచ్చెయ్యపేట : వేసవి శిక్షణ శిబిరాలతో పిల్లల్లో సృజనాత్మకత మరింత పెరుగుతుందని బుచ్చెయ్యపేట సర్పంచ్ సుంకర లక్ష్మి అన్నారు. స్థానిక గ్రంథాలయంలో శుక్రవారం జరిగిన శిక్షణ ముగింపోత్సవంలో మాట్లాడారు. అనంతరం వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ వి.కృష్ణారావు, స్థానికులు పాల్గొన్నారు.

రోలుగుంట : గ్రంథాలయాల్లో ఉండే విలువైన పుస్తకాలను విద్యార్థులు చదివి విజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని ఎంఈవో జాన్ ప్రసాద్ సూచించారు. శుక్రవారం ఇక్కడి శాఖా గ్రంథాలయంలో జరిగిన వేసవి విజ్ఞాన శిబిరం ముగింపోత్సవాల్లో ముఖ్య అతిథిగా మాట్లాడారు. అనంతరం వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. సీఆర్పీ సతీష్, గ్రంథాలయాధికారిణి వరలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

మాడుగుల : ఇక్కడి శాఖా గ్రంథాలయంలో వేసవి విజ్ఞాన శిబిరం గురువారం ముగిసింది. శుక్రవారం ఏర్పాటైన ముగింపోత్సవానికి సర్పంచ్ కళావతి హాజరయ్యారు. శిక్షణ సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు ఆమె ద్వారా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో జవ్వాది వరహాలు, దంగేటి సూర్యారావు, మార్కెట్ కమిటీ ఛైర్‌పర్సన్ శ్రీనాధు శ్రీనివాసరావు, పంచాయతీ కార్యదర్శి చీపురుపల్లి నాయుడు పాల్గొన్నారు.

చీడికాడ: వేసవి శిక్షణ శిబిరాలు విద్యార్థులకు ఎంతో ఉపయోగపడ్డాయని ఉద్యోగుల సంఘం మండల అధ్యక్షుడు వేచలపు సత్యం అన్నారు. స్థానిక గ్రంథాలయంలో నిర్వహించిన శిక్షణ శిబిరం ముగిసిన సందర్భంగా ఏర్పాటైన కార్యక్రమంలో మాట్లాడారు. వివిధ పోటీల్లో పాల్గొన్న విద్యార్థులకు బహుమతులు అందజేశారు. గ్రంథాలయాధికారి జోగేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కె.కోటపాడు : విద్యార్థులు గ్రంథాలయాలను సద్వినియోగం చేసుకోవాలని తెలుగు పండిట్ ఎం.మురళీకృష్ణ గుర్రన్న, కె.కిరణ్‌కుమార్, పరమేష్ అన్నారు. కె.కోటపాడు శాఖా గ్రంథాలయంలో గత నెల పదిహేనో తేదీ నుంచి జరుగుతున్న వేసవి విజ్ఞాన శిబిరం శుక్రవారం ముగిసిన సందర్భంగా మాట్లాడారు. వివిధ పోటీల విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయాధికారిణి కె.సౌమ్య, స్థానికులు పాల్గొన్నారు.



చీడికాడ గ్రంథాలయంలో బహుమతులు పొందిన పిల్లలతో గ్రంథాలయ సిబ్బంది

జీలుగు విత్తనాలు పుచ్చిపోయాయ్

... 5వ పేజీ తరువాయి

మండిపడుతున్నారు. వెంటనే నాణ్యమైన విత్తనాలు సరఫరా చేయాలని కోరుతున్నారు.

వరి విత్తనాలకు ఎదురుచూపులు

ఖరీఫ్ ఆరంభమవుతున్నా వరివిత్తనాల సరఫరాపై అధికారులు స్పందించడం లేదని రైతులు వాపోతున్నారు. ఇప్పటికే చెరువుల కింద పొలాల్లో ఆకుమడులను సిద్ధం చేసుకున్నామని, ఏటా జూలైలో వరినాట్లు వేస్తామని చెబుతున్నారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్నాయని, ఈ దశలో వరి విత్తనాలు సరఫరా చేయకపోతే సమయానికి ఆకు లభించే పరిస్థితి ఉండదంటున్నారు. గత ఏడాది కూడా నాతవరం మండలంలో అరకొరగా వరి విత్తనాలను సరఫరా చేశారని గుర్తుచేస్తున్నారు. ముఖ్యంగా ఆర్‌జీఎల్ రకం సక్రమంగా పంపిణీ చేయలేదని గుర్తుచేస్తున్నారు.

నర్సీపట్నం మండలంలో తెలుగుదేశానికే ఆధిక్యం

నర్సీపట్నం అర్బన్, జూన్ 7 : సార్వత్రిక ఎన్నికల్లో నర్సీపట్నం టీడీపీ ఎమ్మెల్యే అభ్యర్థి అయ్యన్నపాత్రుడుకు ప్రజలు ఘన విజయం చేకూర్చారు. నర్సీపట్నం మండలంలోని 12 పంచాయతీల్లో 2,961 ఓట్ల మెజారిటీని ఆయన సాధించారు. మొత్తం 30 పోలింగ్ కేంద్రాల్లో 27 చోట్ల టీడీపీ అత్యధిక ఓట్లు పొందగా, కేవలం మూడుచోట్లే వైసీపీ పైచేయి సాధించింది. అత్యధికంగా వేములపూడి పంచాయతీలో టీడీపీకి 1206 ఓట్లు మెజార్టీ రావడం విశేషం ఎంపీపీ సుర్ల రాజేశ్వరి స్వగ్రామం యరకన్నపాలెంలో, దుగ్గాడలో మినహా అన్ని పంచాయతీల్లోనూ టీడీపీకి మెజార్టీ వచ్చింది. అమలాపురం పంచాయతీ పరిధిలో టీడీపీకి 960, వైసీపీకి 794, యరకన్నపాలెం పంచాయతీ పరిధిలో టీడీపీ 568 వైసీపీ 719, మెట్టపాలెంలో టీడీపీ 602 వైసీపీ 484, మొండికండిలో టీడీపీ 340 వైసీపీ 177, దుగ్గాడలో టీడీపీ 478 వైసీపీ 721, వేములపూడి పంచాయతీలో టీడీపీ 2,528 వైసీపీ 1,322, ధర్మసాగరంలో టీడీపీ 991 వైసీపీ 717, నీలంపేటలో టీడీపీ 607 వైసీపీ 401, గబ్బాడలో టీడీపీ 883 వైసీపీ 540, గురందొరపాలెంలో టీడీపీ 572 వైసీపీ 526, నగరంలో టీడీపీ 368 వైసీపీ 142, చెట్టుపల్లిలో టీడీపీ 1819 వైసీపీ 1477, కేఎల్‌పురంలో టీడీపీ 474 వైసీపీ 146, ఏఎల్‌పురంలో టీడీపీ 310 వైసీపీ 220, బంగారయ్యపేటలో టీడీపీకి 242, వైసీపీకి 153 ఓట్లు వచ్చాయి.



అనకాపల్లిలో ఓట్ల కౌంటింగ్ దృశ్యం (ఫైల్)

మాకవరపాలెం మండలంలో టీడీపీకి 4,666 మెజారిటీ

మాకవరపాలెం, జూన్ 7 : సార్వత్రిక ఎన్నికల్లో మండలంలో టీడీపీకి 4,666 ఓట్ల మెజారిటీ లభించింది. అత్యధిక బూత్‌లలో సైకిల్‌కు ప్రజలు ఓట్లు వేయగా, వైసీపీ కొన్ని బూత్‌లలో మాత్రమే ఆధిపత్యం సాధించింది. బూత్‌ల వారీగా వచ్చిన ఓట్ల వివరాలు ఇలా.. వజ్రగడ పోలింగ్ బూత్ 204లో టీడీపీకి 476, వైసీపీ 318 ఓట్లు పడ్డాయి. 205లో టీడీపీ 339 వైసీపీ 219, 206లో టీడీపీ 342 వైసీపీ 295, 207 గంగవరంలో టీడీపీ 328 వైసీపీ 237, 208లో టీడీపీ 411 వైసీపీ 331 209 కొండలఅగ్రహారంలో టీడీపీ 278 వైసీపీ 316, 210లో టీడీపీ 344 వైసీపీ 266, 211లో టీడీపీ 414 వైసీపీ 280, 212మల్లవరంలో టీడీపీ 469 వైసీపీ 292, గిడుతూరు 213లో టీడీపీ 382 వైసీపీ 324, 214లో టీడీపీ 478 వైసీపీ 245, 215లో టీడీపీ 309 వైసీపీ 227, 216 బయ్యవరంలో టీడీపీ 119 వైసీపీ 96, 217లో టీడీపీ 413 వైసీపీ 312, 218 మాకవరపాలెంలో టీడీపీ 229 వైసీపీ 352, 219లో టీడీపీ 375 వైసీపీకి 327, 221పీఎస్‌లో టీడీపీ 303 వైసీపీకి 227, 222పీఎస్‌లో టీడీపీకి 308,వైసీపీ 301, 223పీఎస్‌లోటీడీపీ 333,వైసీపీ 190,నారాయణరాజుపేటలో 220లో టీడీపీ 295, వైసీపీ 114.పైడిపాలలో 224పీఎస్‌లో టీడీపీ 296, వైసీపీ 217, 225పీఎస్‌లో టీడీపీకి 303,వైసీపీ 252, లచ్చన్నపాలెంలో 226పీఎస్‌లో టీడీపీ 437, వైసీపీ 284, 227లో టీడీపీ 445, వైసీపీ 270, 228లో టీడీపీ 529, వైసీపీ 336, పెద్దిపాలెంలో 229లో టీడీపీ 503, వైసీపీ 541, బూరుగుపాలెంలో230లోటీడీపీ 248, వైసీపీ 278, 231లో టీడీపీ 285, వైసీపీ 280, 332లో టీడీపీ 248, వైసీపీ 262, 233లో టీడీపీ 267, వైసీపీ 337, పాపయ్యపాలెంలో 234లో టీడీపీ 440,వైసీపీ 375, తాడపాలలో 235లో టీడీపీ 535, వైసీపీ 354, అప్పన్నదొరపాలెం 236లో టీడీపీపీ, వైసీపీ 194, తూటిపాల 237లో టీడీపీ 370, వైసీపీ 408, 238లో టీడీపీ 322, వైసీపీ 192, 239లో టీడీపీ 374, వైసీపీ 243, మామిడిపాలెంలో 240లో టీడీపీ 350, వైసీపీ 409, జెడ్.గంగవరం 241లో టీడీపీ 351, వైసీపీ 235, శెట్టిపాలెంలో 242లో టీడీపీ 571,వైసీపీ 450, భీంబోయినపాలెంలో 243లో టీడీపీ 643, వైసీపీ 377 వచ్చాయి. అలాగే, రాచపల్లిలో 244లో టీడీపీ 414,వైసీపీ 401, 245లో టీడీపీ 523, వైసీపీ 311, రామన్నపాలెం 246లో టీడీపీ 376, వైసీపీ 339, 247లో టీడీపీ 362, వైసీపీ 233, యరకన్నపాలెం 248లో టీడీపీ 398, వైసీపీ 223, తామరం 249లో టీడీపీ 201, వైసీపీ 356, 250లో టీడీపీ 325, వైసీపీ 276, 251లో టీడీపీ 457, వైసీపీ 261, పీపీఅగ్రహారం 252లో టీడీపీ 457, వైసీపీ 213, చిన్నయ్యపాలెం 253లో ఈడీపీ 367, వైసీపీ 280, జంగాలపల్లి 254లో టీడీపీ 487, వైసీపీ 217, 255లో టీడీపీ 377, వైసీపీ 268 పడ్డాయి. అదేవిధంగా జికోడూరు 256లో టీడీపీ 419, వైసీపీ 261, 257లో టీడీపీ 373, వైసీపీ 244, 258లో టీడీపీ 505, వైసీపీ 394, నగరం 259లో టీడీపీ 352, వైసీపీ 288, జివెంకటాపురం 260లో టీడీపీ 288, వైసీపీ 297, 261లో టీడీపీ 112, వైసీపీ 156, సుబ్రహ్మణ్యపాలెం 262లో టీడీపీ 131, వైసీపీ 218 ఓట్లు వచ్చాయి.

గొలుగొండ మండలంలో

సైకిల్‌కే ఓటర్ల ఆదరణ

గొలుగొండ/కృష్ణాదేవిపేట 7 : మండలంలోని 54 పోలింగ్ కేంద్రాల్లో 41,353 ఓట్లు ఉండగా 35,712 ఓట్లు పోలయ్యాయి. కృష్ణాదేవిపేట బూత్-1లో టీడీపీకి 401 వైసీపీ 213 ఓట్లు వచ్చాయి. 2లో టీడీపీకి 375 వైసీపీ 238, చీడికాడనాగాపురం-3లో టీడీపీకి 391 వైసీపీకి 209, 4లో టీడీపీకి 219 వైసీపీకి 339, కొంగసింగి-5లో టీడీపీకి 309 వైసీపీకి 276, ఆరో కేంద్రంలో టీడీపీకి 287 వైసీపీ 194 ఓట్లు వచ్చాయి. ఏఎల్‌పురం7లో టీడీపీకి 413 వైసీపీకి 195, 8లో టీడీపీకి 305 వైసీపీ 183 9లో టీడీపీకి 455 వైసీపీకి 313, 10లో టీడీపీకి 522 వైసీపీకి 272, 11లో టీడీపీకి 415 వైసీపీకి 202, 12లో టీడీపీకి 441 వైసీపీకి 134, 13లో టీడీపీకి 433 వైసీపీకి 153, లింగంపేట 14లో టీడీపీకి 264 వైసీపీకి 35, 15లో టీడీపీకి 244 వైసీపీకి 241, కొత్తమల్లంపేట 16లో టీడీపీకి 315 వైసీపీకి 272, 17లో టీడీపీకి 303 వైసీపీకి 369, 18లో టీడీపీకి 505 వైసీపీకి 312, గొలుగొండ-19లో టీడీపీకి 285 వైసీపీకి 382, 20లో టీడీపీకి 361 వైసీపీకి 319, మల్లంపేట 21లో టీడీపీ 365 వైసీపీకి 227 ఓట్లు వచ్చి. అలాగే, 22లో 638 ఓట్లుపోలవ్వగా టీడీపీకి 231,వైసీపీకి 324 మెజార్టీ వైసీపీకి 142, పప్పుశెట్టిపాలెం 23లో 628ఓట్లుపోలవ్వగా టీడీపీకి 324,వైసీపీకి 285, మెజార్టీ టీడీపీకి 39ఓట్లు, 24లో 497ఓట్లుపోలవ్వగా టీడీపీకి 311,వైసీపీకి 177 మెజార్టీ టీడీపీకి 134ఓట్లు, జోగంపేట 25లో 577ఓట్లుపోలవ్వగా టీడీపీకి 371,వైసీపీకి 193 మెజార్టీ టీడీపీకి 178ఓట్లు, 26లో 582ఓట్లుపోలవ్వగా టీడీపీకి 337,వైసీపీకి 211, మెజార్టీ టీడీపీకి 126ఓట్లు, 27లో 613 ఓట్లుపోలవ్వగా టీడీపీకి 319 వైసీపీకి 266 మెజార్టీ టీడీపీకి 53ఓట్లు,28పుత్తడిగైరంపేట856 ఓట్లుపోలవ్వగా టీడీపీకి 380,వైసీపీకి 446 మెజార్టీ వైసీపీకి 66 ఓట్లు, 29మంగర్లపాలెంలో434ఓట్లుపోలవ్వగా టీడీపీకి 197,వైసీపీకి 211 మెజార్టీ వైసీపీ 14ఓట్లు, దిబ్బలపాలెం30లో 488ఓట్లుపోలవ్వగా టీడీపీకి 250,వైసీపీకి 223 మెజార్టీ టీడీపీకి 36 ఓట్లు, 31పాకలపాడులో 766 ఓట్లుపోలవ్వగా టీడీపీకి 346,వైసీపీకి 398 మెజార్టీ వైసీపీకి 52ఓట్లు, 32లో661ఓట్లుపోలవ్వగా టీడీపీకి 350,వైసీపీకి 295 మెజార్టీ టీడీపీకి 55ఓట్లు, 33లో 639ఓట్లుపోలవ్వగా టీడీపీకి 259,వైసీపీకి 355 మెజార్టీ టీడీపీకి 96ఓట్లు, ఏటిగైరంపేట34లో616ఓట్లుపోలవ్వగా టీడీపీకి384,వైసీపీకి 213 మెజార్టీ టీడీపీకి 171, 35లో585 ఓట్లుపోలవ్వగా టీడీపీకి346 , వైసీపీకి 216 మెజార్టీ టీడీపీకి 130 ఓట్లు, , రవాణాపల్లి36లో773 ఓట్లుపోలవ్వగా టీడీపీకి 410,వైసీపీకి343 మెజార్టీ టీడీపీకి 67, కొమరి37లో542 ఓట్లుపోలవ్వగా టీడీపీకి320 వైసీపీకి217 మెజార్టీ టీడీపీకి103 ,చీడిగుమ్మల 38లో709 ఓట్లుపోలవ్వగా టీడీపీకి276 వైసీపీకి398 మెజార్టీ వైసీపీకి 122 ఓట్లు,39లో658 ఓట్లుపోలవ్వగా టీడీపీకి336 వైసీపీకి 294 మెజార్టీ టీడీపీకి 42, 40లో 863 ఓట్లుపోలవ్వగా టీడీపీకి360 వైసీపీకి465 మెజార్టీ వైసీపీకి 105 ఓట్లు, 41లో 802 ఓట్లుపోలవ్వగా టీడీపీకి370 వైసీపీకి390 మెజార్టీ వైసీపీకి 20ఓట్లు, 42లో 714 ఓట్లుపోలవ్వగా టీడీపీకి 405,వైసీపీకి278 మెజార్టీ టీడీపీకి127ఓట్లు, కొత్తూరు43లో 784 ఓట్లుపోలవ్వగా టీడీపీకి 400,వైసీపీకి 373 మెజార్టీ టీడీపీకి27 ఓట్లు, గుండుపాలకొత్తూరు44లో899 ఓట్లుపోలవ్వగా టీడీపీకి443 వైసీపీకి 421మెజార్టీ టీడీపీకి22 ఓట్లు, 45గుండుపాలలో 834 ఓట్లుపోలవ్వగా టీడీపీకి 439 ,వైసీపీకి 377 మెజార్టీ టీడీపీకి62 ఓట్లు, సాలికమల్లవరం 46లో572లో ఓట్లుపోలవ్వగా టీడీపీకి321 వైసీపీకి282 మెజార్టీ టీడీపీకి29ఓట్లు, అమ్మపేట47లో671 ఓట్లుపోలవ్వగా టీడీపీకి308 వైసీపీకి337 మెజార్టీ వైసీపీకి29 ఓట్లు, , చోద్యం 48లో663 ఓట్లుపోలవ్వగా టీడీపీకి357 వైసీపీకి 276 మెజార్టీ టీడీపీకి81 ,49లో 622 ఓట్లుపోలవ్వగా టీడీపీకి311 వైసీపీకి 282 మెజార్టీ టీడీపీకి29, గాదంపాలెం50లో 573 ఓట్లుపోలవ్వగా టీడీపీకి 242 వైసీపీకి306 మెజార్టీ వైసీపీకి 64ఓట్లు, కశిమి51లో 975 ఓట్లుపోలవ్వగా టీడీపీకి 534,వైసీపీకి388 మెజార్టీ టీడీపీకి196, కొత్తయల్లవరం52లో 701 ఓట్లుపోలవ్వగా టీడీపీకి489 వైసీపీకి184 మెజార్టీ టీడీపీకి305, రాజపేట53లో 607 ఓట్లుపోలవ్వగా టీడీపీకి340 వైసీపీకి251 మెజార్టీ టీడీపీకి89 ,కొత్తఎల్లవరం54లో 657 ఓట్లుపోలవ్వగా టీడీపీకి358 వైసీపీకి279 మెజార్టీ టీడీపీకి 79 వచ్చాయి.